# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 118 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం- 01 - మే - 2025


## కులగణనపై
# కేంద్ర ప్రభుత్వం నిర్ణయం..

- కేంద్రం కుల గణన నిర్ణయంపై సీఎం రేవంత్ హర్షం
- ప్రధాని మోదీ, కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు
- రాహుల్ గాంధీ విజన్ సాకారమైందన్న ముఖ్యమంత్రి
- తెలంగాణను దేశం అనుసరిస్తోందని వ్యాఖ్య
- టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కూడా స్వాగతం, ప్రభుత్వ విజయమన్న వ్యాఖ్య




హైదరాబాద్ : దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర క్యాబినెట్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దార్శనికత నెరవేరబోతోందని అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయగలిగారని పేర్కొన్నారు. దేశంలో కుల గణన ప్రక్రియను ప్రారంభించిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కుల గణన ఆవశ్యకతపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాటం చేసిందని, తెలంగాణ కాంగ్రెస్ నేతలు సైతం ఢిల్లీ వేదికగా ఆందోళనలు నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. "తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోంది" అనే విషయం మరోసారి స్పష్టమైందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## అసెంబ్లీకి రానప్పుడు కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు..




- అధికారం లేకపోతే ఫామ్‌హౌస్ నుంచి బయటకు రారా..? అంటూ ప్రశ్నించారు.
- కేసీఆర్ పదేళ్లు ఫామ్‌హౌస్‌లోనే ఉండాల్సిందేనంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.
- మీ కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చుకున్నారంటూ సీఎం రేవంత్ విమర్శించారు..

హైదరాబాద్ : అసెంబ్లీకి రాను పిల్లలను పంపుతానని మాట్లాడుతున్నారు.. సభకు రానప్పుడు ప్రతిపక్షహోదా మీకెందుకు?.. సభకు రానప్పుడు ప్రశ్నించే హక్కు మీకు ఎలా వస్తుంది..? అధికారం ఉంటేనే బయటకు వస్తారా.. అంటూ బీఆర్ఎస్ పార్టీ వజ్రోత్సవ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అధికారం లేకపోతే ఫామ్‌హౌస్ నుంచి బయటకు రారా..? అంటూ ప్రశ్నించారు. తాము పదేళ్లు అధికారంలో ఉంటామని..

## కులగణనపై కేంద్రం కీలక నిర్ణయం..
# మోదీకి థాంక్స్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

- కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కూడా నిర్వహించాలని
- సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సర్వేను విజయవంతంగా పూర్తి చేసింది.
- కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కులగణన కోసం ఉద్యమాలు చేపట్టింది.
- కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కూడా నిర్వహించాలని నిర్ణయించడం ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారింది.




దేశంలో కులగణన అంశం మళ్లీ చర్చకు వచ్చింది. ఈ క్రమంలోనే తాజాగా జనగణనతో పాటు కులగణనను చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కూడా నిర్వహించాలని నిర్ణయించడం ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారింది. ఈ నిర్ణయం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నిర్ణయం కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దీర్ఘకాలిక దృష్టికి సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. మరోవైపు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ విజయంగా అభివర్ణించారు.

### కులగణనలో ముందడుగు

తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిసారిగా కులగణనను శాస్త్రీయంగా, పారదర్శకంగా నిర్వహించింది. రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సర్వేను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ కులగణన ద్వారా రాష్ట్రంలో ఏ కులం వారు ఎంత నిష్పత్తిలో ఉన్నారనే విషయం స్పష్టంగా తేలింది.

## మూడు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన..




- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజులు మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు.
- మూడు రాష్ట్రాల్లో ప్రధాన పర్యటన షెడ్యూల్ ఖరారైంది.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన,

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు.

## మా అమరావతి' అని గర్వంగా
# చెప్పుకునేలా నిర్మిస్తాం

- పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, బూత్‌స్థాయి నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- అమరావతిలో మూడేళ్లగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వెల్లడి
- రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.
- వచ్చే 3 ఏళ్లలోనే అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చెప్పారు.




అమరావతి : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత ఆకాంక్ష తీరే విధంగా రాజధాని నిర్మాణం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరిన్ని చేపట్టవచ్చన్నారు. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టున్న సీఎం, వచ్చే 3 ఏళ్లలోనే అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చెప్పారు. సాక్షి మీడియాలో వచ్చేవి ఎప్పుడూ తప్పుడు వార్తలేనన్న చంద్రబాబు, వైఎస్సార్సీపీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు. తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మే 2న జరగుతున్న అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు,

## సింహాచలం ఘటనను
# రాజకీయం చేయొద్దు

### బాధితులకు అండగా నిలుద్దాం




- బాధిత కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం అందిస్తామన్న హోం మంత్రి అనిత
- తప్పు చేసినట్లు తేలితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని స్పష్టం
- మృతుల్లో ఏ పార్టీ వారున్నా నష్టపరిహారం అందిస్తామని అనిత స్పష్టం

అమరావతి : సింహాచలం ఘటనలో బాధిత కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం అందిస్తామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.


## అభివృద్ధికి చిరునామాగా అమరావతి
# మోదీ చేతుల మీదుగా పునఃప్రారంభం

- అమరావతి పునఃప్రారంభ పనులకు ఎల్లుండి రాష్ట్రానికి ప్రధాని మోదీ
- రాజధానిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన
- భవిష్యత్తు అవసరాలు తీర్చే ప్రపంచ స్థాయిరాజధానిగా అవతరించనుంది.
- రాజధాని ప్రాజెక్టులతో పాటు రాష్ట్రానికి సంబంధించి పెద్ద ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



అమరావతి : ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ప్రజా రాజధాని అమరావతి పునఃప్రారంభ పనులు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా మే 2న ప్రారంభం కానున్నాయి. దశాబ్ద కాలం కిందట 2015 అక్టోబర్?లో అమరావతికి శంకుస్థాపన చేసిన మోదీ తిరిగి పునఃప్రారంభ పనులు ప్రారంభించనున్నారు. రాజధాని అమరావతిని అభివృద్ధికి చిరునామాగా నిలిపేలా బృహత్ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది. ఇప్పటికే 30 వేల కోట్ల రూపాయల పైచిలుకు పెట్టుబడుల్ని ఆకర్షించిన నగరం అత్యాధునిక హంగులతో భవిష్యత్తు అవసరాలు తీర్చే ప్రపంచ స్థాయిరాజధానిగా అవతరించనుంది. వెలగపూడి సచివాలయం వెనుక దాదాపు 250 ఎకరాల విస్తీర్ణంలో ఇందుకు చేపట్టిన ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయి. సీఎం చంద్రబాబు, మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు ఉన్నతాధికారులు నిరంతం మోదీ పర్యటన ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. ప్రాజెక్టులకు శంకుస్థాపనలు: అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా శాశ్వత హైకోర్టు, సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలతో పాటు న్యాయమూర్తుల నివాస సముదాయాలకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల గృహ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. రాజధాని ప్రాజెక్టులతో పాటు రాష్ట్రానికి సంబంధించి పెద్ద ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. మిగతా..2లో

## యునిసెఫ్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం




- యువతకు నైపుణ్యాభివృద్ధి, సాధికారతకు యునిసెఫ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం
- 2 లక్షల మంది విద్యార్థులకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంవోయూ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాభివృద్ధి మరియు సాధికారత కల్పించేందుకు యునిసెఫ్‌తో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ప్రభుత్వం, యూనిసెఫ్ మూడు ప్రధాన యువశక్తి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాయి. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఎస్‌డీసీ, యునిసెఫ్ యువాహ్ ప్రతినిధులు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా యునిసెఫ్, ఏపీఎస్ఎస్‌డీసీ పరస్పర సహకారంతో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ (వైఎఫ్ఎస్ఐ), యూత్ హబ్, పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్

## భారత్, పాక్
# మధ్య ఉద్రిక్తతలు




- పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ కఠిన చర్యలు
- పాకిస్థాన్ సైతం భారత్‌పై కఠిన చర్యలు ప్రకటించింది.
- భారతదేశ విమానాలకు తమ ఎయిర్‌స్పేస్‌ను మూసేస్తున్నట్టు ఇటీవల ప్రకటించింది.

న్యూఢిల్లీ: పహల్గాంలో ఉగ్రవాదులు నరమేధానికి పాల్పడి 26 మంది టూరిస్టులను కాల్చిచంపిన తర్వాత భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.

# భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు

మొదటి పేజి తరువాయి

ఏ క్షణంలోనైనా భారత్ సైనిక చర్యకు దిగవచ్చంటూ పాక్ నేతలు బహిరంగంగా ప్రకటిస్తూనే, గట్టి గుణపాఠం చెబుతామనే రీతిలో మాట్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా పాక్ ప్రభుత్వం ఇస్లామాబాద్, లాహోర్‌లో నో-ఫ్లై జోన్ ను ప్రకటించింది. మే 2వ తేదీ వరకూ ఇది అమలులో ఉంటుందంటూ 'నో టు ఎయిర్‌మన్' నోటీసు జారీ చేసింది. ఆ ప్రకారం నిర్దేశిత గగనతలంలోకి ఏ విమానం కూడా ప్రవేశించరాదు. జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడికి గట్టి జవాబిస్తామంటూ భారత్ విస్పష్టంగా ప్రకటించడంతో ఇస్లామాబాద్, లాహెూర్ ఎయిర్‌స్పేస్‌లో ఈ నోటీసును పాక్ జారీ చేసింది. రాబోయే 24 నుంచి 36 గంటల్లో మిలటరీ దాడులకు భారత్ వ్యూహరచన చేస్తున్నట్టు ఇంజెలిజెన్స్ సమాచారం తమ వద్ద ఉందని పాకిస్థాన్ సమాచార శాఖ మంత్రి అతావుల్లాహ్ తరార్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. హహల్గాం దాడిలో పాక్ ప్రమేయం ఉందంటూ న్యూఢిల్లీ కల్పిత, నిరాధార ఆరోపణలు చేస్తోందని, సైనిక దురాక్రమణ చర్యలకు పాల్పడేందుకే ఈ వాదనలు చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో గుబులు మొదలైనట్టు తెలుస్తోంది. కాగా, పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ కఠిన చర్యలకు దిగడంతో పాకిస్థాన్ సైతం భారత్‌పై కఠిన చర్యలు ప్రకటించింది. ఇందులో భాగంగా భారతదేశ విమానాలకు తమ ఎయిర్‌స్పేర్‌ను మూసేస్తున్నట్టు ఇటీవల ప్రకటించింది.

## సింహాచలం ఘటనను రాజకీయం చేయొద్దు

# - బాధితులకు అండగా నిలుద్దాం

మొదటి పేజి తరువాయి

ఈ ప్రమాదంపై రాజకీయం చేయొద్దని బాధితులకు అండగా నిలుద్దామని చెప్పారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కమిటీ వేశారని తెలిపారు. ఈ కమిటీ నివేదిక వచ్చేసరికి 2 రోజులు సమయం పడుతుందన్నారు. తప్పు చేసినట్లు తేలితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మృతుల్లో ఏ పార్టీ వారున్నా నష్టపరిహారం అందిస్తామని అనిత స్పష్టం చేశారు. మరణాలకు పార్టీలతో ముడిపెట్టవద్దని సూచించారు. మరోవైపు విశాఖ కేజీహెచ్ మార్చురీలో ఏడుగురు మృతదేహాలకు గాను ఐదింటికి పోస్ట్?మార్టం పూర్తయింది. అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించనున్నారు. అసలేం జరిగిదంటే : సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతి చెందారు. ఒకరు గాయపడ్డారు. మృతుల్లో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు.

# కులగణనపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం..

### ఇది తెలంగాణ ప్రభుత్వ విజయం: మహేశ్ కుమార్ గౌడ్

మొదటి పేజి తరువాయి

కుల గణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయమని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. సాధారణ జన గణనతో పాటు కులాల వారీగా గణాంకాలను సేకరించాలనే నిర్ణయం హర్షించదగిన విషయమని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనల స్ఫూర్తితోనే తెలంగాణలో కుల గణన సర్వేను ప్రారంభించామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగానే కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు కుల గణనకు అంగీకరించిందని మహేశ్ కుమార్ గౌడ్ అభిప్రాయపడ్డారు.

## కులగణనపై కేంద్రం కీలక నిర్ణయం..

# మోదీకి థాంక్స్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ఈ డేటా ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేసే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ఒక చారిత్రాత్మక నిర్ణయంగా నిలిచింది.

### రాహుల్ గాంధీ విజన్

రాహుల్ గాంధీ గత కొన్నేళ్లుగా కులగణన కోసం నిరంతరం పోరాటం చేశారు. విపక్ష నేతగా ఉన్నప్పటికీ, ఆయన దేశ విధానాలను ప్రభావితం చేయగలిగారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కులగణన కోసం ఉద్యమాలు చేపట్టింది. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో ఆందోళనలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఈ పోరాటాల ఫలితంగా, కేంద్రం ఎట్టకేలకు ప్రజల ఒత్తిడికి లొంగిపోయి కులగణన నిర్వహించేందుకు సిద్ధమైందన్నారు.

### దిగొచ్చిన బీజేపీ

తెలంగాణలో కాంగ్రెస్ నిర్వహించిన కులగణనను ఇంతకాలం బీజేపీ అపహాస్యం చేసింది. అయితే, ఇప్పుడు కేంద్రం కులగణన నిర్వహించాలని నిర్ణయించడం బీజేపీ తెలంగాణ దారిలోనే నడుస్తోందనడానికి నిదర్శనమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయంగా ఆయన అభివర్ణించారు. అంతేకాదు, తెలంగాణలో ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

### తెలంగాణ మోడల్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన శాస్త్రీయమైనదన్నారు. ఈ గణన ఆధారంగా రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని నెలకొల్పేందుకు అనేక కీలక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ చేసిన పనిని దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైందని పేర్కొన్నారు. ఈ కులగణన ద్వారా రాష్ట్రంలోని వివిధ కులాల జనాభా నిష్పత్తిని ఖచ్చితంగా తెలుసుకోవడం సాధ్యమైంది. దీని ఆధారంగా సమర్థవంతమైన విధానాలు రూపొందించబడ్డాయని వెల్లడించారు.

## అసెంబ్లీకి రానప్పుడు

# కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా ఎందుకు..

మొదటి పేజి తరువాయి

కేసీఆర్ పదేళ్లు ఫామ్‌హౌస్‌లోనే ఉండాల్సిందేనంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ సభలో కేసీఆర్.. ప్రభుత్వ పథకాలు ఆగాయంటూ పేర్కొనడంపై సీఎం రేవంత్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. కేసీఆర్ తెచ్చిన పథకాల్లో ఏ పథకం ఆగిందో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉచిత కరెంట్, కళ్యాణలక్ష్మి, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా ఎన్నో పథకాలు అమలవుతున్నాయి ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు కేసీఆర్‌కు కనబడటం లేదా? అని ప్రశ్నించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పదేళ్లు గుంపు పాలైందని.. కాళేశ్వరం సహా ఏ పథకం మీదైనా చర్చకు సిద్ధమేనంటూ రేవంత్ రెడ్డి ప్రకటించారు. తమ నిర్ణయాల్లో లోపాలు ఉంటే సవరించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కడుపు నిండా విషం పెట్టుకుని కేసీఆర్ మాట్లాడుతున్నారంటూ రేవంత్ మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలనా? అని నిలదీశారు. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణను కేసీఆర్‌కు.. విమర్శించే హక్కు లేదన్నారు. పదేళ్ల పాలనలో ప్రజలకు కాదు.. మీ కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చుకున్నారంటూ సీఎం రేవంత్ విమర్శించారు..

# యునిసెఫ్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం

మొదటి పేజి తరువాయి



(పీ2ఈ) కార్యక్రమాలను అమలు చేయనున్నారు. ఇంటికో వ్యాపారవేత్త, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ఇవి ఎంతగానో తోడ్పాటును అందించనున్నాయి. యువతలో నవీన ఆవిష్కరణలు, ఇంక్లూజన్, స్థిర జీవనోపాధి అవకాశాలను పెంపొందించనున్నాయి. యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ ద్వారా పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ అభ్యసించే 2 లక్షల మంది యువతకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఉద్యోగ సృష్టి, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అందించేందుకు యూనిసెఫ్ గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు. యూత్ హబ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించిన బహుభాషా డిజిటల్ వేదిక ద్వారా యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, వాలంటీర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ (పీ2ఈ) కార్యక్రమం ద్వారా 15 నుంచి 29 సంవత్సరాల మధ్యగల యువతకు ఉచితంగా అంతర్జాతీయ స్థాయిలో డిజిటల్, ప్రొఫెషనల్ నైపుణ్య శిక్షణను అందిస్తారు.

# మా అమరావతి' అని గర్వంగా చెప్పుకునేలా నిర్మిస్తాం

మొదటి పేజి తరువాయి



అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజధానిలో చేపట్టే 49 వేల కోట్ల పనులకు మోదీ శంకుస్థాపన చేస్తారని ముఖ్యమంత్రి వెల్లడించారు. వీటితో పాటు వర్చువల్ విధానంలో రాష్ట్రంలో సంబంధించి 57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మోదీ చేతుల మీదుగా జరగనున్నట్లు వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి: గత పాలకులు మూడు రాజధానుల పేరుతో రాజధానిని నిర్వీర్యం చేశారని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించిందన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు చెప్పామని గుర్తు చేశారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళు తున్నందున ఆర్థిక కష్టాలున్నా ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. వచ్చే నెలలోనే అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభించటంతో పాటు పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అభివృద్ధిలో టీడీపీ పాత్ర చెరగనిది: రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు స్వర్ణాంధ్ర విజన్-2047 రూపొందించుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా రాజధానికి భూములు సమీకరించామన్న చంద్రబాబు, రాష్ట్ర భవిష్యత్ కోసం రైతులు భూములు ఇచ్చారని కొనియాడారు. కేంద్రం సహకారంతో రాజధానికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణం ఇచ్చాయని గుర్తు చేశారు. కర్నాటక వాళ్లు మా బెంగళూరు, తెలంగాణ ప్రజలు మా హైదరాబాద్, తమిళనాడు వాసులు మా చెన్నై అని అని ఎలా చెప్పుకుంటారో, మన రాష్ట్ర ప్రజలు కూడా మా అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా నిర్మిస్తామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిలో టీడీపీ పాత్ర చెరగనిదన్న చంద్రబాబు, హైదరాబాద్ వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం వస్తోందని వివరించారు. 99 పైసలకే ఇచ్చామనేది తప్పుడు ప్రచారం: రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయని వెల్లడించారు. విశాఖపట్నంలో టీసీఎస్ స్థాపన ద్వారా భారీగా ఉద్యోగాలు లభిస్తాయనన్నారు. భోగాపురం విమానాశ్రయాన్ని కూడా శరవేగంగా నిర్మిస్తున్నామన్నారు. శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ 5 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనుందని వివరించారు. విశాఖలో ఉర్సా కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు ఎకరా భూమిని కోటి 50 లక్షలకు కేటాయిస్తే 99 పైసలకే ఇచ్చామని వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలిపి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. సాక్షి మీడియాలో ఎప్పుడూ తప్పుడు వార్తలే రాస్తారని, వైఎస్సార్సీపీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు. వైన్, మైన్, శాండ్, ల్యాండ్ ఇలా అన్నింటిలోనూ దోచుకున్నారని దుయ్యబట్టారు. ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీఏనే గెలవాలి: కష్టపడ్డ కార్యకర్తలను గుర్తిస్తూ నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. జిల్లాల పర్యటనకు వెళ్లిన సమయంలో ఇప్పటికే 8 నియోజకవర్గాల కార్యకర్తలతో నేరుగా సమావేశమయ్యానని గుర్తు చేశారు. పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలన్న ఆయన, ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో మూడు పార్టీల కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. మెడ మీద కత్తి పెట్టినా పార్టీ జెండా వదలని కార్యకర్తలకే తన ప్రాధాన్యమని స్పష్టం చేశారు. కార్యకర్తల మనోభావాలకు విరుద్ధంగా ఏ నాయకుడూ వ్యవహరించడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. తాను ప్రభుత్వానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో, కార్యకర్తలకు కూడా అంతే ఇస్తానని స్పష్టం చేశారు. కడపలో మహానాడును ఘనంగా నిర్వహించుకుందామన్న చంద్రబాబు, ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీఏనే గెలవాలని పిలుపునిచ్చారు. అందుకే అమరావతి నుంచి: సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు చనిపోవడం బాధాకరమని నేతలతో సీఎం చంద్రబాబు అన్నారు. ఘటన స్థలానికి వెళ్దామంటే భక్తుల దర్శనాలకు అంతరాయం కలుగుతుందని స్థానిక నేతలు చెప్పడంతో అమరావతి నుంచే సమీక్షించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలను మంత్రులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారన్న ముఖ్యమంత్రి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారన్నారు. ఉదయం నుంచి తాను ఇతర కార్యక్రమాలు రద్దు చేసుకుని ఘటన తదనంతర పరిస్థితులను పర్యవేక్షించానని చెప్పారు.

## అభివృద్ధికి చిరునామాగా అమరావతి

# - మోదీ చేతుల మీదుగా పునఃప్రారంభం

మొదటి పేజి తరువాయి



డీఆర్?డీవో, డీపీఐఐటీ, ఎన్?హెచ్?ఏఐ, రైల్వేకు సంబంధించి రూ.57,962 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నాగాయలంకలో దాదాపు రూ.1,500 కోట్లతో నిర్మించే మిసైల్ టెస్ట్ రేంజ్?కు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది. రాజధానిలో 30 శాతం పచ్చదనం: అమరావతి నిర్మాణ ప్రణాళికను పరిశీలిస్తే పర్యావరణం, పౌరజీవనం మధ్య సమతౌల్యం పాటిస్తూ ఈ మాస్టర్ ప్లాన్ రూపుదిద్దుకుంది. అమరావతిని అత్యంత సౌకర్యవంతమైన నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దుతూ అత్యున్నత జీవన ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, ఆర్థిక వాతావరణంతో అభివృద్ధి చెందే నగరంగా మాస్టర్ ప్లాన్ ఉంది. స్థిరత్వం, రహదారుల అనుసంధానం, జీవన ప్రమాణాలు, నవీకరణ, వారసత్వ పరిరక్షణ, అన్ని వర్గాలు కలిసి ఉండేలా ఈ ప్రణాళికలో పెద్దపీట వేశారు. ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు, గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం కోసం మలిదశ భూ సమీకరణ చేపట్టారు. గ్రీన్, బ్లూ కాన్సెప్ట్?తో రాజధానిలో 30 శాతం పచ్చదనం, నీటి ప్రవాహానికి ప్రాధాన్యం ఇచ్చారు. బాహ్య, అంతర్ వలయ రహదారుల్ని 4 జాతీయ రహదారులతో అనుసంధానించేలా గ్రిడ్ రోడ్ విధానం చేపట్టనున్నారు. భూగర్భ కారిడార్ ద్వారానే నీరు, మురుగునీరు, వరద నీరు, శుద్ధి చేసిన నీటి పంపిణీతో పాటు విద్యుత్, ఐసీటీ సరఫరా జరగనుంది. 3300 కిలోమీటర్లకుపైగా సైక్లింగ్, వాకింగ్ ట్రాక్?లు ఏర్పాటు కానున్నాయి. సంప్రదాయేతర ఇంధన వనరులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాన్ని గ్రీన్ ఫీల్డ్ మోడల్?లో నిర్మించనున్నారు. అసెంబ్లీ, సచివాలయం, హెచ్?ఓడీ కార్యాలయాలు, హైకోర్ట్?లు ఐకానిక్ భవనాలుగా నిర్మించనున్నారు.

ప్రధాని సభకు ముమ్మర ఏర్పాట్లు - మోదీ రాక కోసం ఎదురుచూస్తున్న రాజధాని రైతులు

సంస్థలు ఏర్పాటు: రాజధాని అమరావతి నగరం రూ.30,885.5 కోట్ల పెట్టబడుల్ని ఇప్పటికే ఆకర్షించింది. విద్యారంగంలో బిట్స్ అమరావతి, ఎక్స్?ఎల్ఆర్ఐ, విట్, ఏఐఐఎంలు, వైద్య రంగంలో ఈఎస్ఐతో పాటు ఎల్వీ ప్రసాద్? ఐ ఇనిస్టిట్యూట్, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రులు తమ సంస్థల ఏర్పాటుకు ముందుకొచ్చాయి. ఆతిథ్య రంగంలో హిల్టన్, మారియట్, నోవోటెల్, క్రౌన్ ప్లాజాలు హెూటళ్లు నిర్మించనుండగా బ్యాంకింగ్ రంగంలో ఆర్బీఐ, ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, నాబార్డ్?లు తమ క్యార్యాలయాల ఏర్పాటుకు సముఖత వ్యక్తం చేశాయి. ప్రభుత్వ రంగ సంస్థలైన సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్, విదేష్ భవన్, హడ్కో, హెచ్ పీసీఎల్?లు అమరావతిలో ఏర్పాటు కానున్నాయి. భారతదేశంలోనే తొలి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతిలో ఏర్పాటు కానుంది. దీనికి ఐబీఎం, టీసీఎస్, ఎల్అండ్ టీ, ఐఐటీ మద్రాస్?లు తమ సహాయ సహకారాలు అందించనున్నాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుతో పాటు సీఐఐ ఆధ్వర్యంలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ అమరావతిలో ఏర్పాటు కానుంది. వచ్చే 3 ఏళ్లలో ప్రారంభానికి నోచుకునే విధంగా 21వ శతాబ్ధపు భవిష్యత్తు రాజధాని నిర్మాణంలో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొననున్నారు. జపాన్‌లో అనుసరిస్తున్న మియావాకి విధానం ద్వారా రాజధాని అమరావతిలో వేగంగా పచ్చదనం విస్తరింపచేయవచ్చన్న మోదీ సూచనను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. ఆ దిశగా పచ్చదనం పెంపొందించేందుకు పెద్దపీట వేస్తోంది. ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి: ప్రధాని పర్యటన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని మంత్రి నారాయణ వెల్లడించారు. ప్రధాని బహిరంగ సభ వేదిక వద్ద ఏర్పాట్లను అధికారులతో పాటు మంత్రి పరిశీలించారు. ఈ సాయంత్రానికి మొత్తం ఏర్పాట్లు పూర్తవుతాయన్నారు. వర్షం వస్తే పార్కింగ్?కు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయం చూడాలని సీఎం సూచించారని దీనిపై పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. 3000 బస్సులు, 1000 కార్లకు పార్కింగ్ ఏర్పాట్లు ముందుగా చేశారన్నారు. 5 లక్షల పైగా జనాభా వచ్చే అవకాశం ఉండటంతో పార్కింగ్?కు మరిన్ని ప్రాంతాలు ఏర్పాటు చేస్తున్నారని నారాయణ తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానం పలుకుతున్నామని మంత్రి వెల్లడించారు.

# మూడు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన..

మొదటి పేజి తరువాయి



ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. మే 1, 2 తేదీల్లో మహారాష్ట్ర కేరళ , ఆంధ్రప్రదేశ్‌లలో ప్రధాని పర్యటించనున్నారు. ముంబైలో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను పీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 దేశాలకు చెందిన మంత్రుల భాగస్వామ్యంతో గ్లోబల్ మీడియా డైలాగ్ సదస్సు జరుగనుంది. అలాగే కేరళలోని విజింజం అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇది భారతదేశపు మొట్టమొదటి పూర్తిస్థాయి కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు ప్రధాని. ఏపీ బహుళ రోడ్డు , రైలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి.. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని మోదీ చేయనున్నారు.

### ఏపీలో ప్రధాని పర్యటన వివరాలు

మే 2న ఏపీలో పర్యటించనున్న ప్రధాని మోదీ.. రాజధాని అమరావతిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హైకోర్ట్, సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలతో పాటు న్యాయమూర్తుల నివాస సముదాయాలకు పీఎం శంకుస్థాపన చేస్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల గృహ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. రాజధాని ప్రాజెక్టులతో పాటు పెద్ద ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు మోదీ. డీఆర్‌డీవో, డీపీఐఐటీ, ఎన్‌హెచ్ఏఐ, రైల్వేస్‌కు సంబంధించి రూ.57,962 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు ప్రధాని. నాగాయలంకలో దాదాపు రూ.1,500 కోట్లతో నిర్మించే మిసైల్ టెస్ట్ రేంజ్ కు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన వైజాగ్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్మించే యూనిటీ మాల్‌కు శంకుస్థాపన రూ.293 కోట్లతో గుంతకల్ వెస్ట్ నుంచి మల్లప్ప గేట్ వరకు చేపట్టిన రైల్వే ప్రాజక్టుకు శంకుస్థాపన కాకుండా... రూ. 3176 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడా అమరావతి వేదికగా వర్చ్యువల్ పద్ధతిలో శంకుస్థాపనలు అలాగే రూ.3680 కోట్ల విలవైన పలు నేషనల్ హైవే పనులను ప్రారంభించనున్నారు మోదీ రూ.254 కోట్లతో పూర్తి చేసిన ఖాజీపేట - విజయవాడ 3వ లైన్, గుంటూరు గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన బుగ్గనపల్లి, కేయూఎఫ్ పాణ్యం లైన్‌లను ప్రధాని ప్రారంభించనున్నారు. మొత్తం రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేయనున్నారు ప్రధాని మోదీ

# చల్లని కబురు.. వచ్చే నాలుగు రోజులు వర్షాలే వర్షాలు..

తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. పగలు ఎండలు దారెత్తిస్తున్నాయి.. ఈ క్రమంలోనే.. అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఎండలతోపాటు.. వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఐఎండి సూచనల ప్రకారం ఉత్తర కోస్తాంధ్ర మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. దీని ప్రభావంతో రానున్న నాలుగు రోజులు కోస్తాంధ్రలో మేఘావృతమైన వాతావరణంతో పాటు అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, రాయలసీమలో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. చెదురుమదురుగా భారీవర్షాలు నమోదు కావొచ్చని పేర్కొన్నారు. అలాగే మరోవైపు కొన్నిచోట్ల ఎండ తీవ్రత ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. గురువారం, శుక్రవారం ఉష్ణోగ్రతలు 40-42ిీ%జ% మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల క్రింద నిలబడరాదన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోయే నాలుగు రోజులు వాతావరణం క్రింద విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వివరించారు.

మే 1, గురువారం:

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

మే 2, శుక్రవారం:

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

మే 3, శనివారం:

రాష్ట్ర వ్యాప్తంగా మేఘావృతమైన వాతావరణంతో పాటు కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

మే 4, ఆదివారం:

బుధవారం సాయంత్రం 6 గంటల నాటికి అనకాపల్లి జిల్లా దార్లపూడిలో 66మిమీ, ఎస్.రాయవరంలో 59మిమీ, అ

# సంపాదకీయం

## కశ్మీర్ విసురుతున్న సరికొత్త సవాళ్లు

రాజ్యాలు, ప్రభుత్వాలు అత్యంత బలంగా ఉన్నప్పుడు విముక్తి పోరాటాలైనా, విచ్ఛిన్నకర పోరాటాలైనా ఎంత సుదీర్ఘకాలం జరిగినా విజయవంతమయ్యే అవకాశాలు లేవని ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీ నుంచి ఎల్‌టీటీఈ వరకు అనేక సంస్థలు నిర్వహించిన సంఘర్షణలు రుజువు చేస్తున్నాయి. ప్రజాస్వామిక స్ఫూర్తితో పాటు ప్రజాచైతన్యం వెల్లువలా లేనంతవరకూ, శక్తియుక్తులపై సరైన అవగాహన లేనంతవరకూ నెత్తురు టేరులు పారడం తప్ప వేరే ప్రయోజనం ఉండదు. కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న సంస్థలకు ఎంత పొరుగు దేశం నుంచి మద్దతు అందుతున్నా మొత్తం భారతదేశ ప్రజల ఆకాంక్షలను అధిగమించి విజయం సాధించడం ఏనాడూ సాధ్యం కాదని ఇప్పటికే తేలిపోయింది. అయినా పహల్గామ్ ఘటనలో అమాయకులైన పర్యాటకుల్ని పొట్టనపెట్టుకోవడం ఉగ్రవాదులకే కాదు, వారిని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు కూడా స్వయంఘాతుక చర్యగా మారిందనడంలో సందేహం లేదు. 'సర్జికల్ దాడుల తర్వాత మోదీ ప్రభుత్వం సీమాంతర ఉగ్రవాదాన్ని దాదాపు అరికట్టింది..' అని హోంమంత్రి అమిత్ షా గత ఏడాది ప్రకటించారు. ఈ ఏడాది ఏప్రిల్ 6%-%8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో విస్తృతంగా పర్యటించిన అమిత్ షా సరిహద్దుల్లో భద్రతా చర్యలను సమీక్షించారు. అన్ని భద్రతా ఏజెన్సీలు కలిసికట్టుగా సమన్వయంతో జమ్ము కశ్మీర్‌లో శాంతి భగ్నం కాకుండా చూడాలని కోరారు. వాస్తవాధీన రేఖ వద్ద అధునాతన ఎలెక్ట్రానిక్ నిఘా వ్యవస్థల్ని ప్రవేశపెట్టే విషయం కూడా ఆయన చర్చించారు. జమ్ముకశ్మీర్‌లో అమిత్ షా పర్యటించి వచ్చి రెండు వారాలు కాకముందే ఉగ్రవాదులు పహల్గామ్‌లో పెద్ద ఎత్తున పర్యాటకుల్ని కాల్చి చంపారు. 20 నిమిషాల పాటు పర్యాటకుల్ని కాల్చి చంపుతున్నప్పుడు రాష్ట్ర పోలీసుల కానీ, సీఆర్‌పీఎఫ్ కానీ ఒక్కరు కూడా దరిదాపుల్లో లేరు రా, సైన్యం, ఐబీ, బీఎస్ఎఫ్, పోలీసు లేదా ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఏమి చేస్తున్నాయి? ఈ సంఘటన తర్వాత దేశ ప్రజల రక్తం మరిగిపోయినట్లు దేశ వ్యాప్తంగా వెల్లువలా వచ్చిన ప్రతిస్పందనలు స్పష్టమవుతున్నాయి. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలైంది. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసి ఆరు సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ 11 సంవత్సరాల్లో అడపాదడపా ఉగ్రవాద ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఎన్ని చర్యలు తీసుకున్నా ఉగ్రవాదుల నెట్‌వర్క్ విచ్ఛిన్నమైనట్లు దాఖలాలు కనపడడం లేదు. 2016లో యూరిలో 14 మంది, 2018లో కుల్గామ్, పుల్వామాలో 56 మందిని, 2023లో రియాసీలో 9 మందిని చంపడం పెద్ద ఘటనలు కాగా అయిదుగురి లోపు బలిగొన్న సంఘటనలు ఎన్నో. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా 2024 జూన్ 9 నుంచి 2025 వరకు ఉగ్రవాదుల హింసాకాడకు 60 మందికి పైగా ప్రజలు బలయ్యారు. వీరిలో 33 మంది సైనికులు కూడా ఉన్నారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే పహల్గామ్‌లో ఇంత పెద్ద సంఖ్యలో పర్యాటకుల్ని మతం అడిగి చంపడం ఒక ఎత్తు. 2000 సంవత్సరంలో అమరనాథ్ వెళుతున్న 32 మంది యాత్రికుల్ని ఇదే పహల్గామ్‌లోని నున్వాన్ బేస్ క్యాంప్ వద్ద కాల్చి చంపారు. ఈ నేపథ్యంలో జూలై 3 నుంచి ఆగస్టు 9 వరకు జరగాల్సిన అమర్‌నాథ్ యాత్ర పరిస్థితిపై ఆందోళన నెలకొన్నది. పర్యాటకులపై దాడి చేసి స్థానిక ఆర్థిక వ్యవస్థల్ని భగ్నం చేయాలన్న ఒక దీర్ఘకాలిక ప్రణాళికతో ఈ పహల్గామ్ దాడి జరిగినట్లు పాక్ సైనికాధ్యక్షుడు ఆసిమ్ మునీర్ మాటల్ని బట్టి అర్థమవుతుంది. మరి మనకెందుకు ఉప్పందలేదు? సీమాంతర ఉగ్రవాదం కశ్మీర్‌లో ప్రజలను ఇంకెంతకాలం బలిగొంటుంది? నిజానికి ఆర్ఎస్ఎస్ నేపథ్యం నుంచి వచ్చి, మొక్కవోని జాతీయవాద దృక్పథం ఉన్న నరేంద్రమోదీ వంటి బలమైన నాయకుడు గతంలో ఎప్పుడూ లేరని ఆయన అభిమానులు సందర్భం వచ్చినప్పుడల్లా చెప్పుతూ ఉంటారు. 'నా కవిత్వం యుద్ధ ప్రకటనతో సమానం. అది ఊకదంపుడు కాదు.

# పతార లేని పాలన

'ఏం చేస్తున్నావే కోడలా అంటే పారబోసి ఎత్తుకుంటున్నా అత్తా' అన్నదట వెనుకటికి ఓ కోడలు పిల్ల. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు తీరు అందుకు భిన్నంగా ఏమీ లేదు. వరంగల్ సభలో తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్ పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్ చదివితే ప్రభుత్వ పెద్దలు తత్తరబిత్తర పడిపోతున్నారు. అన్నింట్లో సున్నా మార్కులు రావడమే అందుకు కారణం. మొదట మంత్రులు, పార్టీ నేతలు గాయి చేశారు. సర్కారు సాధించిన గొప్ప సంగతులేమిటో చెప్పలేక ఎదురుదాడితో సరిపెట్టారు. అడ్డగోలుగా విమర్శలు గుప్పించేందుకే మొగ్గు చూపారు. వారి సంగతి అలా వదిలేస్తే ఇప్పుడు స్వయంగా గుంపుమేస్త్రీ ఆత్మ సమర్థనకు దిగారు. ఆ సమర్థన సెల్ఫ్‌గోల్ లా ఉండటమే విడ్డూరం. ఏడాదిన్నర కాలంగా పథకాలకు చిత్రికలు పడుతున్నారట. సమయమంతా ప్లానింగ్‌లోనే గడిచిపోయిందట. ఇక నుంచి తడాఖా చూపిస్తారట. ఇదీ ఆయన మాటల్లోని సారాంశం. అంటే ఇప్పటిదాకా ఏమీ చేయలేదని ఒప్పుకున్నట్టే. కేసీఆర్ అంటున్నది, ప్రజలు చెవియొగ్గి వింటున్నదీ ఆ మాటే. 'శుష్కప్రియాలు, శూన్యహస్తాలు' తప్ప తమ ప్రభుత్వం సాధించిందేమీ లేదని రేవంత్ చెప్పకనే చెప్పారు. మాట మీద నిలబడటం కష్టం కానీ ఎగ్గొట్టేందుకు ఎన్నో దారులు. రాజు గారు మెచ్చుకొని ఉల్లిగడ్డ చేతుల వెట్టినట్టు శాంపిల్ పథకాలతో సరిపెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. కేసీఆర్ పాలనా పగ్గాలు చేపట్టేనాటికి రాష్ట్రం అంధకారంలో ఉన్నది. ఎటుచూసినా అస్తవ్యస్త స్థితి. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నది. ప్రతికూల శక్తులు దెబ్బతీయాలని చూస్తున్నాయి. ఆ పరిస్థితుల్లో ఆయన రాష్ట్రాన్ని స్థిరంగా వెలుగుల వైపు నడిపించారు. ప్రగతిపథంలో ప్రథమ స్థానంలో పరుగెత్తించారు. రేవంత్ బడేభాయ్ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర సర్కార్ బీఆర్ఎస్ పాలనకు ఇచ్చిన అవార్డులు, రివార్డులే అందుకు తార్కాణం. కేసీఆర్ దూరదృష్టి, దార్శనికత, వ్యూహ చతురత, నాయకత్వ పటిమ అందుకు కారణం. నిరంతర సమాలోచనలతో రాష్ట్రానికి దశ-దిశ నిర్దేశించిన తీరు అద్వితీయం. సంపద పెంచి అందరికీ పంచిన తీరు అనన్య సామాన్యం. అన్ని సూచీల్లో రాష్ట్రం అగ్రస్థానాలకు ఎగబాకడం ఆయన పాలనా సామర్థ్యానికి నిలువెత్తు నిదర్శనం. మామూలుగా సంసారాలు నడపడమే కష్టమంటారు. అలాంటిది సర్కారును నడపడం మామూలు విషయం కాదని ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు. 'కనీసం మంత్రిగా చేసిన అనుభవం కూడా లేదు రాష్ట్ర భారాన్ని ఎలా నడిపిస్తారని' పదవిలోకి వచ్చిన కొత్తలో అడిగితే 'గుంపుమేస్త్రీకి అన్నీ తెలియాలా' అని తెలివిగా సమాధానమిచ్చారు సీఎం రేవంత్. అది తప్పించుకుతిరిగే సమాధానమని ఇప్పుడు తేటతెల్లమైంది. ఏడాదిన్నర సాక్షిగా ఆయన పరిపాలనా సామర్థ్యం బట్టబయలైంది. పంచభక్ష్య పరమాన్నాలు వడ్డించిన పళ్లెంలో రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పగిస్తే ఖాళీ ఖజానా చేతికిచ్చారనే కల్లబొల్లి కబుర్లతో పాలన మొదలుపెట్టారు రేవంత్. బీఆర్ఎస్ అప్పులు చేయడం తప్పని ఇల్లెక్కి కూసినోళ్లు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. గతంలోని అన్ని ప్రభుత్వాలు కలిపి చేసిన అప్పుల కంటే ఎక్కువ మొత్తంలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేసింది. మరి ఆ అప్పును ఏ బొందలో పోశారో వారికే తెలియాలి. ఇప్పుడేమో అప్పు పుట్టడం లేదని కూడా బీద అరుపులు అరుస్తున్నారు. పతార పోగొట్టుకొని అప్పు అడిగితే ఎవరూ ఇవ్వరనే కనీస ఇంగితం గుంపుమేస్త్రీకి లేకపోతే ఎలా?

# ఐదేండ్లుంటే అదృష్టవంతులే..



'మళ్లీ మనమే గెలుస్తాం, పదవుల కోసం తొందర వద్దు, వేచి ఉండాలని' ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి పదవులపై ఆశలు పెట్టుకొన్న ఎమ్మెల్యేలకు, నాయకులకు పదే పదే ఇదే మాట చెప్తున్నారు. అద్దంకి దయాకర్ పదమూడేండ్ల పాటు నిరీక్షించిన తర్వాత శాసనమండలి సభ్యత్వం దక్కిన విషయాన్ని ప్రస్తావిస్తూ అలా ఓపికతో నిరీక్షించినవారికే పదవులు దక్కుతాయంటున్నారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో పదేండ్లు అధికారంలో ఉంటామని చెప్పేవారు. ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతూ వస్తున్నా కొద్దీ మళ్లీ మనమే గెలుస్తామనే ఉపన్యాసం మరింత ఎక్కువ సాగుతుంది. మళ్లీ గెలుస్తామని సీఎం ఎంత గట్టిగా చెప్తున్నా, ఫీల్డ్‌లో వాతావరణం బాగా తెలిసిన ఎమ్మెల్యేలు, నాయకులు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ రాదని గ్రహించి మంత్రి పదవుల కోసం గట్టిగానే డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు వచ్చినప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో ఏ ప్రభుత్వం ఉన్నా సీఎంపై ఎవరు విమర్శ చేసినా అధికారపక్షం నుంచి మంత్రులు, శాసనసభ్యులు, నాయకులు మూకుమ్మడిగా దాడికి దిగేవారు. కానీ, రేవంత్‌ను కాంగ్రెస్ సీనియర్‌లు ఔట్ సైడర్‌గానే చూస్తున్నారు. 'ప్రభుత్వం మీద, నా మీద విమర్శలు వచ్చినా స్పందించరా? నేనే సమాధానం చెప్పుకోవాలా?' అని సమావేశాల్లో పార్టీ నాయకులను స్వయంగా ముఖ్యమంత్రి ప్రశ్నించే పరిస్థితి. సాధారణంగా మంత్రివర్గ విస్తరణ అనే ప్రచారం జరిగినప్పుడల్లా పదవులు ఆశించేవారు విమర్శలు వినిపిస్తే విపక్షంపై మాటల యుద్ధానికి దిగేవారు. రేవంత్ పాలనలో అది కూడా కనిపించడం లేదు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నరవుతున్నది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మంత్రి వర్గ విస్తరణపై విస్తృతంగా ప్రచారం జరుగుతున్నది. ఢిల్లీకి సీఎం వెళ్లినప్పుడల్లా మంత్రివర్గ విస్తరణ కోసమే అని ప్రచారం సాగింది. ఉగాదికి ఖాయమని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. ఢిల్లీ నుంచి మాత్రం సంకేతాలు ఏమీ అందడం లేదు. కాంగ్రెస్ ఇంచార్జిల మార్పు జరుగుతోంది కానీ, మంత్రివర్గ విస్తరణ మాత్రం జరగడం లేదు. విస్తరణ ఊహాగానాలు వచ్చినప్పుడు సీఎం దృష్టిలో పడేందుకు నాయకులు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. ఇక్కడ ఆ ప్రయత్నం కూడా ఏమీ లేదు. 'నా చేతిలో ఏమీ లేదు, నిర్ణయం తీసుకునేది హై కమాండే' అని స్వయంగా సీఎం రేవంత్ ప్రకటించారు. మంత్రివర్గంలోకి తీసుకునే అధికారం అయన చేతిలో లేనప్పుడు ఆయన్ని ప్రసన్నం చేసుకోవడం ఎందుకు? వృథా ప్రయాస అనే ఆలోచనలో నాయకులున్నారు. ఏదేని రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచిన తర్వాత గతంలో సంప్రదాయం ప్రకారం ఢిల్లీ నాయకత్వం సీఎల్‌పీ నాయకుడి పేరును మాత్రమే ప్రకటిస్తుంది. దీనికి భిన్నంగా రాష్ట్రంలో తర్వాత తొలిసారిగా సీఎల్‌పీ నాయకునిగా రేవంత్‌రెడ్డి పేరును ఎన్నికల సమయంలో ప్రకటించడంతో పాటు ఒక్కరే నిర్ణయాలు తీసుకోవడమంటూ ఉండదని, సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటారని ఢిల్లీలో వేణుగోపాల్ ప్రకటించడం విడ్డూరం. దీంతో రేవంత్‌కు ముందే బ్రేకులు వేసి సీనియర్లను సంతృప్తి పరిచారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన చాలామంది నాయకులు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు బోలెడు ఆశలు పెట్టుకొన్నారు. కానీ, కాంగ్రెస్‌లో పరిస్థితి ఏమిటో వారికి తెలిసింది కాబట్టే ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ కాదని బహిరంగంగానే శాసనసభ్యులు ఈసారి విస్తరణలో తమకు అవకాశం ఇవ్వకపోతే ఊరుకునేది లేదని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. మూడు సార్లు మూడు పార్టీలు మారిన వారికి అవకాశం ఇస్తూ కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకొని ఉన్నవారికి అవకాశం ఇవ్వకపోతే సహించేది లేదంటున్నారు. పదేండ్లు విపక్షంలో ఉండి కష్టపడితే తమను పక్కనపెట్టి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి దూరేవారికి ఎలా అవకాశం ఇస్తారని శాసనసభ్యులు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి కాకపోతే వచ్చేసారి అవకాశం ఉంటుందిలే అనే నమ్మకం ఉంటే మరో రకంగా ఉండేవారు. ఈ ఐదేండ్లు పూర్తికావచ్చు కానీ, మళ్లీ వస్తామనే నమ్మకం వారిలో కనిపించడం లేదు. మ్మడి రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో వరుసగా ఐదేండ్ల పాటు కరువు కాటకాలు, తెలంగాణ ఉద్యమం, విద్యుత్ ఉద్యమం-కాల్పులు వంటి తీవ్ర వ్యతిరేకతతో 2004లో బాబు ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. 2004 నుంచి 2009 వరకు కరువు లేదు, మంచి వర్షాలు, అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారు. బాబు హయాంలో రూ.150 పింఛన్ వైఎస్ఆర్ హయాంలో అడిగినవారికి లేదనకుండా పింఛన్ రూ.వెయ్యికి పెంచారు. ఫీజు రీ యింబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తే, ప్రకృతి కరుణించి, మంచి వర్షాలు కురిస్తే కాంగ్రెస్‌కు బొటాబొటీనా 156 సీట్లు మాత్రమే వచ్చాయి. సాధారణ మెజారిటీకి ఎనిమిది సీట్లు మాత్రమే ఎక్కువ వచ్చాయి. 2004లో 185 సీట్లు వస్తే అన్ని సంక్షేమ పథకాలు అమలుచేశాక 156 మాత్రమే వచ్చాయి. అదే టీఆర్ఎస్ విషయానికి వస్తే ఉద్యమపార్టీగా 2014లో 63 సీట్లు వచ్చాయి. మ్యాజిక్ ఫిగర్‌కు కేవలం మూడు సీట్లు ఎక్కువ వచ్చాయి. ఐదేండ్ల పాలనలో రైతుబం ధు, కల్యాణలక్ష్మి, రెండు వేల రూపాయల పింఛన్ వం టి పథకాలు, విద్యుత్ సంక్షోభ దశ నుంచి 24 గంటల విద్యుత్తు వరకు అభివృద్ధి పరంగా ఫలితంగా ఐదేళ్ల పాలన తరువాత 88 సీట్లలో విజయం సాధించారు. ఇక ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోకి వస్తే అద్భుతాలు ఏం చేశారని మళ్లీ అధికారంలోకి వస్తారు. కొత్త పథకాల అమలు మాట దేవుడెరుగు గతంలో అమలుచేసిన పథకాలకే దిక్కులేదు. తులం బంగారం ఊసెత్తడం లేదు. రుణమాఫీ కొందరికే అమలు, రైతుబంధు జాడలేదు. దివాళా తీశామని ప్రతి సమావేశంలో జాతీయగీతంలా దివాళా గీతం ఆలపిస్తున్నారు. గత ప్రభుత్వం కన్నా అద్భుత పథకాలు అమలుచేసి, అద్భుతమైన ప్రగతి సాధించి ఉంటే మళ్లీ గెలుస్తారని చెప్పుకోవడానికి అవకాశం ఉండేది. దివాళా తీశాం, ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతున్నాం అని ఒకవైపు వాళ్లే చెప్తూ మళ్లీ వస్తాం అప్పుడు పదవులు ఇస్తాం అంటే ప్రజల మాట అటుంచి సొంత పార్టీ వాళ్లే నమ్మడం లేదు. ఏడాదికో సారి సీఎంలను మార్చడం వల్ల 83లో ఎన్టీఆర్ పాతుకుపోవడానికి అవకాశం ఇచ్చామని కాంగ్రెస్ భావించడం వల్ల ఆ తర్వాత సీఎంలను మార్చలేదు. వైఎస్ఆర్ మరణంతో మార్పు అనివార్యమైంది. మహా అయితే ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉండవచ్చు కానీ, మరోసారి గెలిచే అవకాశాలున్నాయి అని పదవులు ఆశిస్తున్న వాళ్లే నమ్మడం లేదు.

# కెనడాలో లిబరల్స్‌కు పట్టం





అనుకున్నట్టే అయింది. సోమవారం కెనడాలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో లిబరల్ పార్టీ మరోసారి విజయకేతనం ఎగరేయబోతున్నదని ఫలితాల సరళి తెలియజెబుతోంది. 343 స్థానాలున్న పార్లమెంటులో ఆ పార్టీకి పూర్తి స్థాయి మెజారిటీ వస్తుందా, లేక వేరే పార్టీల ఆసరా కావాల్సివస్తుందా అన్నది మరికొన్ని గంటల్లో తేలిపోతుంది. గత మూడేళ్లుగా అధికార లిబరల్ పార్టీ అసంతృప్తిని మూట గట్టుకుంది. ఈసారి దాని ఓటమి ఖాయమని అన్ని సర్వేలూ జోస్యం చెప్పాయి. మొన్న జనవరిలో సైతం కన్సర్వేటివ్‌ల కన్నా లిబరల్స్ 20 పాయింట్లు వెనకబడివున్నారు. ఈ దశలో అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు కావటం, ఆయన మతిమాలిన ప్రకటనలు, ఎడాపెడా సుంకాల విధింపు లిబరల్ పార్టీకి వరంలా మారాయి. ఇతరేతర సమస్యలవీ మాయమై కెనడాను అమెరికా కబళిస్తుందన్న భయాందోళనలు ఆవహించి కన్సర్వేటివ్ పార్టీని కాదని జనం ఎప్పటిలా లిబరల్ పార్టీవైపే మొగ్గు చూపారు. ప్రధాని పదవి నుంచి జస్టిన్ ట్రూడో తప్పుకోవటం కూడా లిబరల్స్‌కు కలిసొచ్చింది. ఆయన స్థానంలో గత నెల మొదట్లో ప్రధానిగా వచ్చిన మార్క్ కార్నీ చకచకా చక్రం తిప్పారు. ట్రంప్‌తో సాన్నిహిత్యమున్న కన్సర్వేటివ్ పార్టీ వస్తే దేశాన్ని అమెరికా పాదాక్రాంతం చేయటం ఖాయమన్న ప్రచారం పనికొచ్చింది. కన్సర్వేటివ్ పార్టీ జాతకం తలకిందులైంది. ప్రపంచ సంపన్న రాజ్యాల్లో ఒకటిగా, అమెరికా సన్నిహిత మిత్ర దేశంగా, వాణిజ్య భాగస్వామిగా దశాబ్దాలపాటు వెలుగులీనిన కెనడా కొన్నాళ్లుగా కష్టాల్లో కూరుకుపోయింది. అయిదేళ్ల నాడు విరుచుకుపడిన కోవిడ్ వల్ల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. జీవనవ్యయం అపారంగా పెరిగింది. నిరుద్యోగం తారస్థాయికి చేరింది. ఇళ్ల ధరలు ఆకాశాన్నంటాయి. నగరాల్లో అద్దెలు విపరీతంగా పెరగటంతో శివారు ప్రాంతాలకు జనం తరలిపోయారు. గృహ కొనుగోలుదారులు ఆ ఆలోచనను వాయిదా వేసుకున్నారు. ఇళ్లు లేని పౌరుల సంఖ్య పెరుగుతూ పోయింది. వీటన్నిటి పర్యవసానంగా పుట్టుకొచ్చిన సామాజిక అశాంతి మాదకద్రవ్యాల వాడకాన్ని ఊహించని స్థాయికి తీసుకెళ్లింది. దాంతోపాటే నేరాల సంఖ్య ఎక్కువైంది. నిజానికి ఇది కెనడాకు మాత్రమే పరిమితమైన సమస్య కాదు. సంపన్న దేశాలన్నీ ఈ మాదిరే సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. కానీ కెనడా పౌరులు దీన్నంతటినీ లిబరల్ పార్టీ చేతగానితనంగా పరిగణించారు. గత మూడేళ్లుగా కన్సర్వేటివ్ పార్టీ నాయకుడు పియర్ పొయ్‌లేవ్ దేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం తమకే సాధ్యమని ప్రచారం చేశారు. ఆవరించిన ఈ సంక్షోభం బహుశా చాలా దేశాల మాదిరే కెనడాలో కూడా మిత వాదపక్షాన్ని అందలం ఎక్కించివుండేది. కానీ ట్రంప్ అధిక సుంకాలు విధించటం, కెనడాను 51వ రాష్ట్రంగా విలీనం చేసుకోవటం ఖాయమని తరచు చెప్పటం కన్సర్వేటివ్‌ల ఆశల్ని అడియాసలు చేసింది. పౌరుల్లో ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. వారు గెలిస్తే అదే జరగొచ్చునన్న సంశయం బలపడింది. తమ సహజ వనరులు, ఆర్థిక సంపద దోచుకోవటానికి అమెరికా తహతహలాడు తున్నదని, దీన్ని నిలువరించగల పార్టీ లేకుంటే ట్రంప్ అన్నంతపనీ చేస్తారని వోటర్లు భావించారు. ఇళ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిచ్చి వాటి ధరలు దిగొచ్చేలా చేస్తామని రెండు ప్రధాన పక్షాలూ వాగ్దానం చేశాయి. కొత్త భవనాల నిర్మాణంపైవున్న ఆంక్షల్ని ఎత్తేస్తామని కన్సర్వేటివ్‌లు హామీ ఇస్తే... ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తామని కార్నీ వాగ్దానం చేశారు. అమెరికా నిజ స్వరూపం తెలిసింది గనుక ఇకపై భద్రతకు ఆ దేశంపై ఆధారపడకుండా సొంతంగా సైన్యాన్ని రూపొందించుకోవాలని రెండు పార్టీలూ ప్రతిపాదించాయి. అధిక సుంకాల విషయంలో కూడా ఆ రెండు పక్షాలదీ ఒకే మాట. కెనడా ఎగుమతుల్లో 80 శాతం అమెరికాకే చేరతాయి. అధిక సుంకాలు విధిస్తే కెనడా తీవ్రంగా నష్టపోతుంది. తాము కూడా అధిక సుంకాల ప్రక్రియ మొదలెట్టామని,దాంతో ఆ దేశం గత్యంతరం లేక చర్చలకు దిగొచ్చిందని కార్నీ చెప్పారు. అయితే కన్సర్వేటివ్‌లు ఇంత బలంగా ట్రంప్‌పై విరుచుకుపడలేకపోయారు. ఇక అధిక వలసలపై కూడా ప్రజల్లో ఆగ్రహం వుంది. లిబరల్స్ ఏలుబడిలో వలసలు పెరిగాయని వారు నమ్మారు. పర్యావరణ పరిరక్షణ పేరుతో కొత్తగా ఖనిజాలు, శిలాజ ఇంధనాల వెలికితీతను నిలిపేయటంవల్ల ఆ రంగాల్లో ఉపాధి అవకా శాలు అడుగంటాయని, తామొస్తే దీన్ని సరిదిద్దుతామని కన్సర్వేటివ్‌లు హామీ ఇచ్చారు. నిజానికి ఈ సమస్యలే అమెరికాలో మితవాద రిపబ్లికన్ పార్టీని అందలం ఎక్కించాయి. కానీ ట్రంప్ రాకతో ఆ సమస్యలన్నీ మరుగునపడి కెనడాలోని మితవాద పక్షాన్ని కోలుకోలేని దెబ్బతీశాయి. కార్నీ ఏలుబడిలో మనతో కెనడా సంబంధాలు మెరుగుపడతాయన్న అభిప్రాయం అందరిలో వుంది. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించే దారి దొరక్క, ఆ అసంతృప్తిని కప్పిపుచ్చటానికి ట్రూడో భారత్‌తో కోరి వైరాన్ని తెచ్చుకున్నారు. తీరా జగ్‌మీత్ సింగ్ ఆధ్వర్యంలోని ఖలిస్తానీ అను కూల న్యూడెమాక్రటిక్ పార్టీ(ఎన్‌డీపీ)కే ఈసారి దిక్కులేకుండా పోయింది. బలపడిన జాతీయ వాదం ఎన్‌డీపీని దెబ్బతీసింది. సిక్కువోటర్లు లిబరల్స్ వైపే మొగ్గారు. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గవర్నర్‌గా, కెనడా సెంట్రల్ బ్యాంక్ చీఫ్‌గా కార్నీకి ఆర్థిక రంగంలో అపార అనుభవం వుంది. దేశ ఆర్థికవ్యవస్థకు నూతన జవసత్వాలు తెచ్చేందుకు ఆయన సహజవాయు నిక్షేపాల, ఖనిజాల వెలికి తీతకు ప్రాధాన్యమిస్తారని అంచనాలున్నాయి. మొత్తానికి ఇరుగుపొరుగు దేశాల్లో మితవాదులుంటే వారిలో ఒకరికి మాత్రమే గెలుపు దక్కుతుందని... ఒకచోట మితవాదుల దూకుడు మరొక దేశ మితవాదులకు ప్రాణాంతకమవుతుందని కెనడా ఫలితం నిరూపించింది.

# బిజెపి ఆధ్వర్యంలో బసవేశ్వర స్వామి జయంతి



ఆదోని : పూజ్యులు జగజ్యోతి బసవేశ్వర జయంతి సందర్భంగా ఆదోనిలోని బైపాస్ – బసవేశ్వర సర్కిల్ ప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. బసవేశ్వర స్వామి విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తూ, ఆయన సేవలను, ఆత్మవిశ్వాసాన్ని, సామాజిక సమానత్వ పట్ల ఆయన పోరాటాన్ని ఘనంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు విట్టా రమేష్, ఆదూరి విజయ్ కృష్ణ, రమాకాంత్, నాయకులు వాల్మీకి సాయి ప్రసాద్, శ్రీనివాసాచారి, మాలేకర్ శ్రీనివాస్, తోపీ నాగార్జున, చెన్న బసప్ప, లక్ష్మీనారాయణ, నాగరాజు, రమేష్ ఆచారి, శ్రీకాంత్, అంజయ్ కుమార్, నరసింహ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు విట్టా రమేష్ మాట్లాడుతూ "బసవేశ్వర స్వామి చూపిన మార్గం నేటి సమాజానికి అత్యంత అవసరం. 'కయకా వే కైలాస' అనే సిద్ధాంతంతో ఆయన శ్రమను దైవత్వంగా మార్చిన మహోన్నత నాయకుడు అన్నారు. కులమతాలతో లేని సమాజాన్ని ఊహించిన బసవేశ్వరుడు, హక్కుల కోసం పోరాడిన తొలి సమాజసంస్కర్త అని తెలిపారు. ఈ దేశ యువత ఆయన సిద్ధాంతాలను పాటించాలి అని బిజెపి పార్టీ బసవేశ్వరుని స్ఫూర్తిగా తీసుకుని సామాజిక న్యాయం కోసం పోరాడుతుంది." అని అన్నారు. అనంతరం కర్నూలు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఆదూరి విజయ్ కృష్ణ మాట్లాడుతూ, "బసవేశ్వర స్వామి స్థాపించిన 'అనుభవ మంటప' తత్వంలో ప్రతి ఒక్కరికి మాట్లాడే హక్కును కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యానికి మార్గదర్శకుడయ్యారు అని అన్నారు. సమానత్వం, నైతికత, వృత్తినీతి, సేవా దృక్పథం ఆయన బోధనలు అని వివరించారు. బిజెపి పార్టీ ఆయన విధానాలను అనుసరించి, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణంలో కొనసాగుతుంది ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదోనిలోని ప్రజల ఆశీర్వాదంతో బసవేశ్వరుని మార్గాన్ని అనుసరిస్తూ సత్యం, సేవ, సమానత్వం కోసం కృషి చేస్తాం." అని తెలిపారు బసవేశ్వర స్వామి సూత్రాలను నేటి యువతలోకి తీసుకెళ్లే దిశగా బిజెపి పార్టీ పలు కార్యక్రమాలను చేపట్టనున్నదని ప్రకటించారు.

# డీసీఎం ఐ చైర్మన్ కు సన్మానం .



:కర్నూలు : కర్నూల్ నాగేశ్వరావు యాదవ్ కి డీసీఎం ఐ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా పూలమాలలు వేసి శాలువా తో సన్మానించడంజరిగింది కార్యక్రమం కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది . అందులో పాల్గొన్నవారు వేము పెంట రాంబాబు సీనియర్ తెలుగుదేశం నాయకులు ఎన్.టి కృష్ణాజిరావు తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు పి హనుమంతరావు చౌదరి,రవికుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,జేమ్స్ ఎస్సీ సెల్ డైరెక్టర్ ,వెంకటరమణ నరసింహులు ,వెంకటేశ్వర్లు జోర్దని,తెలుగుదేశం పార్టీ దగ్గర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొని నాగేశ్వరరావు డీసీఎంఐ చైర్మన్ కి సన్మానం ని సన్మానం కార్యక్రమం జరిగినది

# లోక్ జాన్‌శక్తి పార్టీ రామ్ విలాస్ సభ్యత్వ ప్రచారము



కాన్పూర్ : : యువత మరియు మహిళల సభ్యత్వ ప్రచారం. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ సింగ్ లోక్ జాన్‌షాక్తి పార్టీ రామ్ విలాస్ సభ్యత్వ ప్రచారం గెలాక్సీ టవర్ నౌబాస్ట్‌లో నడుస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ సింగ్ నాయకత్వం వహించారు. సభ్యత్వ ప్రచారంలో, యువత సభ్యత్వంలో పాల్గొని సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ సింగ్ మాట్లాడుతూ, లోక్ జాన్‌షాక్తి పార్టీ రామ్ విలాస్ ఉత్తరప్రదేశ్‌లో పెద్ద సంఖ్యలో సాధారణ ప్రజల మద్దతు పొందుతున్నారని చెప్పారు. మరియు అతని నాయకత్వంలో, కొత్త వ్యక్తులు పార్టీకి పెద్ద సంఖ్యలో అనుసంధానించబడ్డారు. ప్రతి జిల్లాలో తహసీల్ బ్లాక్ వార్డ్ స్థాయిలో సంస్థను బలోపేతం చేయడానికి ఈ ప్రచారం నడుస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెలిపారు. ఈ సంస్థ గ్రామం నుండి బూత్ స్థాయి వరకు పదునుగా చేయబడుతుంది. ఇందుకోసం జిల్లా స్థాయి అధికారులను కూడా అప్పగించారు. త్వరలో పార్టీ కార్మికులు ఇంటి నుండి ఇంటికి తట్టి పార్టీ విధానాలను జోడిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మనోజ్ గుప్తా, జిల్లా అధ్యక్షుడు విపిన్ యాదవ్ మాట్లాడుతూ, ఉత్తర ప్రదేశ్ లోని అనేక జిల్లాల్లో పార్టీ గ్రాఫ్ తక్కువ సమయంలో ఎక్కువ పెరిగిందని చెప్పారు. దీని ఫలితంగా, యువత నేటి సభ్యత్వ ప్రచారంలో పాల్గొని పాల్గొన్నారు. ప్రచారం సమయంలో, లోక్ జాన్‌షాక్తి పార్టీ కాలిపోతున్న వేడి దృష్ట్యా వేలాది మంది బాటసారులకు కోల్డ్ సిరప్‌ను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మనోజ్ గుప్తా జిల్లా అధ్యక్షుడు విపిన్ యాదవ్ షలెంద్ర సింగ్ గౌర్ కమల్ నాథ్ భాటియా, పెద్ద సంఖ్యలో అధికారులు హాజరయ్యారు.

## యాళ్ళూరు పెద్దమ్మ తల్లి దేవరలో

# పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్




నంద్యాల. : గోస్పాడు మండలం యాళ్ళూరు పెద్దమ్మ తల్లి దేవరలో తెలుగుదేశం పార్టీ నాయకులు గంగుల శంకర్ రెడ్డి ఆహ్వానం మేరకు దేవరలో ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గ్రామం లో ఇంటింటికి తిరిగి టీడీపీ నాయకులను పలకరించి వారి ఆతిద్యాన్ని స్వీకరించారు . అనంతరం పెద్దమ్మ తల్లి దీవెనలు ఈ ఊరు పై ఉండాలని నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిచే విధంగా పెద్దమ్మ తల్లి ఆశీర్వదించాలన్నారు . ఈ కార్యక్రమంలో వారి వెంట గోస్పాడు , నంద్యాల మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు



# పండ్లతోటల పెంపకం లాభదాయకం :- రత్నం




తుగ్గలి :- పండ్లతోటల పెంపకం లాభదాయకం అని క్లస్టర్ ప్లాంటేషన్ టిఏ రత్నం తెలిపారు. బుధవారం తుగ్గలి మండలం రాంకొండ గ్రామంలో ఆయన రైతులతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్లతోటల పెంపకంనకు కేంద్రప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. యస్సి, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులు మామిడి, చీని, బత్తాయి, జామ, థైవాన్ జామ, సపోట, కొబ్బరి, చింత, డ్రాగన్ ఫ్రూట్, సీతాఫలం, అంజీర, దానిమ్మ, నేరేడు, యాఫిల్ బెర్, పండ్లతోటలతొ పాటు మునగ, గులాబీ, మల్లెపూల తోటల సాగుచేస్తే మూడు సంవత్సరాలపాటు నిర్వాహణ ఖర్చులు ప్రభుత్వం ఇస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రప్రభుత్వం బిందు సేద్యం, తుంపర సేద్యం కోసం యస్సి, ఎస్టీ రైతులకు వంద శాతం, బిసి చిన్న సన్నకారు రైతులకు డెబ్బై శాతం రాయితీ ఇస్తుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల రైతులు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, జాబ్ కార్డు జిరాక్స్ ప్రతులను తుగ్గలిలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కార్యాలయంలొ కాని, స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ గాని ఇవ్వాలన్నారు. రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి నేత దామోదరం మృతి పార్టీకి తీరని లోటు..!!

### దామోదరం చిత్రపటానికి వైసిపి సత్యవేడు కన్వీనర్ రాజేష్ ఘన నివాళి...!!

### కన్వీనర్ జీకే ఎంపీపీ నంద తో పాటు నేతల సైతం ఘన నివాళి..!!

### వెంకటరమణ కు రాజేష్ మరియు నేతలు పరామర్శ




కెవిబి పురంశీ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బత్తల వెంకటరమణ ( ఎంసీఏ) తండ్రి దామోదరం (ఎల్లయ్య) మృతి పార్టీకి తీరని లోటు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గం ఇన్చార్జ్ నూక తోటి రాజేష్ తెలిపారు. బత్తల దామోదరం ఈనెల 18వ తేదీ మృత్యువాత పడడంతో 30వ తేదీ బుధవారం కే వి బి పురం మండలంలోని ఎస్ ఎల్ పురం లో (స్వర్ణ లింగేశ్వరపురం) లో కర్మ క్రియలు దామోదరం కుమారులు వెంకటరమణ బాలసుబ్రహ్మణ్యం రవీంద్రబాబులు నిర్వహించారు. దామోదరం జేష్ట కుమారుడు వెంకటరమణ పిలుపు మేరకు సత్యవేడు నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో నేతలు అదేవిధంగా పార్టీలకు అతీతంగా కార్యక్రమానికి హాజరయ్యారు. బత్తల దామోదరం గతంలో తాపీ మేస్త్రి గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ అప్పట్లో అనేకులకు తాపీ మేస్త్రి పని నేర్పించిన నేపథ్యంలో ఎస్ ఎల్ పురం కలతూరు వేములపూడి పాతపాలెం కె వి బి పురం వడ్డీ కండ్రిగ తదితర గ్రామాల్లో అనేకులు ఆ పని నేర్చుకొని జీవనం సాగించుకుంటున్నారు. దీంతో దామోదరం మృతి చెందడంతో పని నేర్చుకున్న వారంతా కన్నీటి పర్యంతమయ్యారు అదే విధంగా కర్మ క్రియలకు హాజరై ప్రగాఢ సానుభూతిని కృతజ్ఞతలు ఆ కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆయన కుమారులు ఉన్నత విద్యలను అభ్యసించి వివిధ రంగాల్లో (ఉద్యోగాల్లో) స్థిరపడ్డారు. పెద్ద కుమారుడు వెంకటరమణ చెన్నైలో ఉండగా రెండవ కుమారుడు బాలసుబ్రహ్మణ్యం అమెరికాలో స్థిరపడ్డాడు. దీంతో తండ్రి కర్మ క్రియలను ఘనంగా నిర్వహించడం భాగంగా ఇంచుమించు 2000 మందికి ఆతిథ్యం ఇచ్చారు. కేవీబీ పురం నుంచి ఎస్ ఎల్ పురం వరకు దామోదరం కట్ అవుట్ లు ఏర్పాటు చేశారు. దామోదరం చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన వారిలో నూక తోటి రాజేష్ తో పాటు కెవిబిపురం మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య ఎంపీపీ రాయదుర్గం ముని లక్ష్మి నందకుమార్ బీరేంద్ర వర్మ వరదయ్యపాలెం పార్టీ కన్వీనర్ దయాకర్ రెడ్డిఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ క్రియాశీలక కార్యదర్శి లాల్బాబ్ యాదవ్ తిరుపతి జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు బి .మాధవి రెడ్డి అడ్వకేట్ ప్రసాద్ రెడ్డి సాంస్కృతిక విభాగం జిల్లా పార్టీ అధ్యక్షులు శాస్త్రి రాజు బిసి సెల్ అధ్యక్షులు హరిబాబుదయాకర్ నాయుడు రమేష్ కె వి బి పురం సర్పంచ్ గిరిబాబు కే వి బి పురం ఎంపీటీసీ అయ్యప్ప ఓల్లూరు ఎంపీటీసీ మోహన్ నాయుడు దశరథరామిరెడ్డి గోవర్ధన్ రెడ్డి అశోక రెడ్డి దయాకర్ నాయుడు మణికంఠ మనీ హరి ప్రవీణ్ కుమార్ ప్రభాకర్ భాష ధనుంజయులు తదితరులు ఉన్నారు

# సివిల్ సప్లై గోడౌన్ లో అధికారుల హవా

### ఇక్కడ తూకాలు ఉండవు అంతా మా ఇష్టమే.

### డబ్బులు ఇస్తేనే డీలర్లకు రేషన్ బియ్యం





ఆలూరు : ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, హొలాగుంద, హాలహర్వి మండల కేంద్రాలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఆలూరు సివిల్ సప్లై గోడౌన్ నందు నిల్వ చేస్తారు.అక్కడి నుండి ఆయా గ్రామాల రేషన్ డీలర్లు రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయడానికి ఆలూరు గోడౌన్ నుండి తీసుకెళ్తారు.నెల చివరి వారం స్టోర్ డీలర్లు వారి వాహనాన్ని అక్కడికి తీసుకు వచ్చి వారికి తగిన కేటాయింపు బియ్యాన్ని గోడౌన్ అధికారులు వారి హమాలీలతో లోడ్ చేయిస్తారు.ఇక్కడే అసలైన మతలబు ఉంటుందని పలువురు డీలర్లు చెబుతున్నారు. అక్కడికి వెళ్లి అక్కడ జరిగే రేషన్ పంపిణీ తంతును నిశితంగా పరిశీలించగా అక్కడ వారు ప్రతి ఒక్క బియ్యపు బస్తా ను తూకం వేయకుండా డీలర్లు తీసుకొచ్చిన వాహనాల్లోకి నేరుగా లోడ్ చేస్తున్నారు. దీనిపై రేషన్ పంపిణీ చేయిస్తున్న ఆర్ఐ శివన్నను , కంప్యూటర్ ఆపరేటర్ చిన్నాను వివరణ అడగగా వారు మాకు నచ్చినట్లు మేము చేస్తాం.ఇక్కడ తూకాలు వెయ్యం.ఇది ఎప్పటి నుండో ఇక్కడ జరుగుతుంది. ఇష్టమున్న డీలర్లు రేషన్ తీసుకెళ్లవచ్చని లేకపోతే తామేమి చేయలేము అంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు. అక్కడే ఉన్న నేరణికి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ రామలింగన్న గౌడ్ మాట్లాడుతూ సివిల్ సప్లై గోడౌన్ అధికారులకు డబ్బులు ఇస్తేనే డీలర్లకు బియ్యం లోడ్ చేస్తున్నారని ప్రతినెల 1500వందల రూపాయలు వీరికి ఇవ్వాలని ఎందుకు ఇవ్వాలి మీకు అని అడిగితే మాకు మామూలు అని అంటున్నారన్నారు. మాకు డబ్బులు ఇవ్వకపోతే మేము మీకు బియ్యం ఎత్తియమని తెగేసి చెబుతున్నారని నీకు ఇష్టం ఉన్నవారికి చెప్పుకోండి అంటూ అధికారులు శివన్న, చిన్న అంటున్నారని తెలిపారు. ఆలూరు గౌడన్లో జరుగుతున్న అవినీతి తతంగంపై సమగ్రంగా విచారన జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగు చూస్తాయని,జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఉన్నతాధికారులు స్పందించి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతూన్నారు.

## తిరుపతి జిల్లా భారత్ స్కౌట్

# అండ్ గైడ్స్ పెట్రోల్ లీడర్ శిక్షణ శిబిరం..!!

### స్కౌట్ అండ్ గైడ్స్ సమాజానికి ఎంతో ఉపయోగకరం..!!

### తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్




కేవీబీ పురం : సమాజానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతో ఉపయోగకరమని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ తెలిపారు.కే వి బి పురం మండలంలో ఏపీ మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలో ఈరోజు ముగింపు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్,నోడల్ ఆఫీసర్ ఏ ఎం ఓ శివశంకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ మాట్లాడుతూ ఈ స్కౌట్ అండ్ గైడ్స్ ఈ సమాజానికి చాలా ఉపయోగకరమని విద్యార్థి దశ నుండి ఇలాంటి శిక్షణ లో అభివృద్ధి పొందాలని ఆయన కోరారు . తరువాత ఈ ఐదు రోజులు శిక్షణ ఏ విధంగా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కెవియన్ కుమార్ ఏ ఎం ఓ.శివ శంకరయ్య అసిస్టెంట్ ఏ ఎం ఓ మధు కే వి బి పురం మండలం ఎం ఈ ఓరవికుమార్ , కేజీబీవీ ప్రిన్సిపాల్ సుకన్య ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, మరియు స్కౌట్ అండ్ గైడ్స్ సిబ్బంది సిఆర్పిలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఆత్మకూరు పట్టణంలో నూతనంగా

# ప్రారంభమైన ఇస్సాక్ పాలీ క్లినిక్.



ఆత్మకూరు నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంఆత్మకూరు పట్టణం లొ స్థానిక కప్పల కుంట శ్రీరామ నగర్ నందు నూతనంగా ప్రారంభమైన ఇస్సాక్ పాలి క్లినిక్.. పేదలకి అతి తక్కువ ఖర్చు తో అందరికి వైద్యం అందించాలని ఒక సంకల్పం తో హర్ష ఈరోజు అనగా 30/4 /2025 బుధవారం ఘనంగా క్లినిక్ కీ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం కీ జనసేన నాయకుడు అరుణ్ వేల్లి అభినందనలు తెలిచేయడం జరిగింది

## ఎన్ ఎచ్ ఓ కింద సి ఎచ్ ఓ లు

# జీతాల సమస్యలు పరిష్కరించండి.



కర్నూలు : వైద్య ఆరోగ్య శాఖ లోని ఎన్ ఎచ్ ఓ కింద సి ఎచ్ ఓ లుగా పని చేస్తున్న గత 2 సంవత్సరాలుగా జీతాభాత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాము, దీనికి సమబంధించి మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఏపీ ఏం సి ఏ దశాల వారిగా చేపట్టిన నిరసన కార్యక్రమం లో భాగంగా ఈనెల 24,25 తేదిన విజయవాడ నడిబొడ్డున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సి ఎచ్ ఓ అందరూ మహా ధర్నా చేసినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో నిరవధిక సమ్మె జిల్లా కేంద్రంలో కార్యక్రమం చేయడం జరిగింది. వైద్య ఆరోగ్య శాఖ లోని ఎన్ ఎచ్ ఎం కింద సి ఎచ్ ఓ లుగా పని చేస్తున్న గత 2 సంవత్సరాలుగా జీతాభాత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని, దీనికి సమబంధించి మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన శాంతియుతమైన నిరసన కార్యక్రమం లో భాగంగా జిల్లా పరిధిలో సి ఎచ్ ఓ లో అందరు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. 6 సంవత్సరాలు దాటిన సి ఎచ్ ఓ లను క్రమంబద్ధికరించాలి,ఎన్ ఎచ్ ఎం లోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23% ఇంక్రిమెంట్ ఇవ్వాలి, ప్రతి నెల శాలరీ తో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలి, ప్రతి సంవత్సరం 5% ఇంక్రిమెంట్ ఇవ్వాలి, ఆర్థికమైన మరియు ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలి. ఈ డిమాండ్ లను తీర్చే వరకు మేము శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని తెలియచేస్తున్నాను

## ఆత్మకూరు పట్టణంలోఇస్సాక్

# న్యూటన్ పాలి క్లినిక్ ప్రారంభించుట.





ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని స్థానిక కప్పలకుంట ,శ్రీరామ్ నగర్ నందు ఇస్సాక్ న్యూటన్ పాలీ క్లినిక్ . ప్రారంభించారు. ప్రముఖ వైద్యులు డా.నాగన్న , డా.రాయుడు వారి మిత్రులు శ్రీ బేతం న్యూటన్ బాబు కుమారుడు బేతం హర్ష జనరల్ మెడిసిన్ డాక్టర్ గా ఆత్మకూర్ పట్టణ ప్రజలకు సేవలు అందించి రాణించాలనీ వారు కోరరు.ఈ కార్యక్రమం లో కోల రాజేష్,యుగంధర్,నాగభూషం ,చలపతి ,ఇతర పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## మహాత్మా శ్రీ బసవేశ్వర

# వారి బోధనలు స్ఫూర్తిగా తీసుకోండి

### జిల్లాలో ఘనంగా మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






నంద్యాల, : మహాత్మ శ్రీ బసవేశ్వర వారి బోధనలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మహాత్మా శ్రీ బసవేశ్వర 892వ జయంతి సందర్భంగా జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, వీరశైవ సంఘం నాయకులు తదితరులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మహాత్మ శ్రీ బసవేశ్వర బోధనల ద్వారా స్ఫూర్తి పొంది సమాజ శ్రేయస్సుకు పాటుపడాలన్నారు. మహాత్మ శ్రీ బసవేశ్వర వారు 12వ శతాబ్దానికి చెందిన వారని ప్రపంచం, దేశమంతా వారి భావనలు, ఆలోచనల గురించి తెలియజేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతోత్సవాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లా విభజన తర్వాత మొట్టమొదటి సారి ఘనంగా మహాత్మ శ్రీ బసవేశ్వర 892వ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహాత్మ శ్రీ బసవేశ్వర వారు శివతత్వాన్ని బోధించడంతో పాటు శివునికి రూపం లేదు, దేవుడు మనలోనే ఉన్నాడన్న విషయాన్ని బోధిస్తూ కుల, మత వివక్షత కోసం పాటుపడ్డారని కొనియాడారు. 12వ శతాబ్దంలో వర్ణాంతర వివాహాలు కూడా చేయడంతో పాటు స్త్రీ, పురుష బేధ నిర్మూలన కోసం కృషి చేయడం జరిగిందన్నారు. అన్ని కులాల వారు ఒకే చోట కూర్చుని భోజనం చేసే సాంప్రదాయాన్ని వీరి సమయంలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అప్పటినుంచే కుల వివక్షతను కూకటి వేళ్ళతో తొలగించడానికి కృషి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. దేశమంతా లింగాయత ధర్మ వ్యాప్తి కోసం కృషి చేశారన్నారు. వీరు సుమారుగా 64 లక్షలకు పైగా ప్రవచనాలు వ్రాయడం ద్వారా విశ్వగురువుగా ఖ్యాతి పొందడం జరిగిందన్నారు. మహాత్మ శ్రీ బసవేశ్వర వారి ప్రవచనాల ద్వారా ఉన్నతమైన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు.అంతకుముందు మహాత్మ శ్రీ బసవేశ్వర గుడిపూజారి సాంబయ్య, నేషనల్ కళాశాల లెక్చరర్ మల్లిఖార్జున బసవేశ్వర ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం వీరశైవ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ కు శాలువ, మొమెంటోతో సత్కరించారు.

## హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్

# ఏర్పాటు చేసి కోటకొండ వరకు సాగునీరు ఇవ్వాలి

### ఏపీ రైతు సంఘం దేవనకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



దేవనకొండ : దేవనకొండ మండలంలో హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి మిగతా గ్రామాలకు సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు బండపల్లి గ్రామంలో రైతులతో సంతకాల సేకరణ చేపియ్యడం జరిగినది ఈ సందర్భంగా కోటకొండ సూరి మాట్లాడుతూ ఈ ప్రాంతం కరువుకు నిలయమైనది పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతానికి నిత్యం అన్యాయం జరుగుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలి అని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఆందోళనలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు హంద్రీనీవా కు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి గుండ్లకొండ గుడిమరల్ల బంటుపల్లి చెల్లెలిచిలిమల బేతపల్లి బండపల్లి కోటకొండ పొలాలకు సాగునీరు అందించాలి అదేవిధంగా గుండ్లకొండ భానుకుంట చెరువు గుడిమరాళ్ల నిమ్మల బండ చెరువు తుమ్మలచెరువు బంటుపల్లి అనుకుంట చెరువు చెల్లెల చెలిమెల చెరువు బండపల్లి చెరువు కోటకొండ చిన్నోని చెరువు మాచాపురం పెద్ద చెరువు హంద్రీనీవా ద్వారా నింపాలి దీనికి అవసరమైన నిధులు ఇచ్చి పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు సాగునీరు ఈ ప్రాంతానికి రావాలంటే రాజకీయాలకు అతీతంగా రైతులందరినీ ఐక్యం చేసి పోరాడాల్సిన అవసరం ఉన్నది అని తెలిపారు సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభం మాత్రమే అని ఆయన తెలిపారు రాబోయే కాలంలో సాగునీరు సాధించుకోవడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని పోరాట కార్యక్రమానికి ప్రజలందరూ రైతులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఇప్పుడు కూటమి ప్రభుత్వం రైతులను దగా చేస్తున్నదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కండేయులు కౌలుట్లయ్య అస్లాం భాష శ్రీరాములు ఆంజనేయులు మరియు రైతులు పాల్గొన్నారు

## గడేకల్లులో ఘనంగా బసవ జయంతి వేడుక



విడపనకల్ మండలం : గడేకల్ గ్రామంలో వీరశైవ లింగాయతలు ఆధ్వర్యంలో బసవ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.బసవ జయంతి వేడుకలో భాగంగా ఉదయం బావి నుండి మేళ వాయిద్యాలు మధ్య గంగిని తీసుకుని వచ్చి,రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు,గ్రామ ప్రజలకు వీరశైవ లింగాయతులు ఆధ్వర్యంలో అన్నప్రసాదములు పెట్టించడం జరిగింది.సాయంత్రం బసవేశ్వర చిత్రపటాన్ని ఎద్దుల బండి పై అలంకరించి గ్రామపురవీధులలో ఊరేగింపు నిర్వహించారు.ఈ ఊరేగింపు కార్యక్రమంలో వీరశైవ లింగాయతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్రం అయోధ్య మందిరం

### అయోధ్యలో రామాయణం బహిరంగ ప్రదర్శన



విడపనకల్లు: : శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్రం అయోధ్య మందిరం ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. శ్రీ బసవేశ్వర సోషల్ కల్చరల్ ఆర్ట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామాయణ బయలాట మరియు అయోధ్య రామయ్య బయలాట, దొడ్డాట భరతనాట్యం కూచుపూడి, కోలాట జానపద నృత్యాలు అలరించాయి. విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామ నుంచి విజయ్ స్వామి, మగేచ రహానే - గోనాలు జె.నాగన గౌడ బృందంచే రామాయణ బయలాటను ప్రదర్శించారు. పాల్గొన్నారు.భారతదేశంలోనే తొలిసారిగా కర్ణాటక రాష్ట్రం విజయనగరం జిల్లా కుడ్లిగి తాలూకా విరూపాపుర గ్రామానికి చెందిన శశికళ అయోధ్యలో రామాయణం, అయోధ్యలో రామయ్య బయలాట దొడ్డట్‌లను ప్రదర్శించిన అయోధ్య సాంస్కృతిక కార్యక్రమం కూడా జరిగింది. బళ్లారికి చెందిన ప్రగతి భరతనాట్య కళాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చారు.

## ఆత్మకూరు పట్టణంలో నూతనంగా ప్రారంభమైనఇస్కాక్ పాలి క్లినిక్ ప్రారంభించుట.





ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని స్థానిక కప్పలకుంట ,శ్రీరామ్ నగర్ నందు ఇస్కాక్ న్యూటన్ పాలీ క్లినిక్ . ప్రారంభించారు. ప్రముఖ వైద్యులు డా.నాగన్న , డా.రాయుడు వారి మిత్రులు శ్రీ బేతం న్యూటన్ బాబు కుమారుడు బేతం హర్ష జనరల్ మెడిసిన్ డాక్టర్ గా ఆత్మకూర్ పట్టణ ప్రజలకు సేవలు అందించి రాణించాలనీ వారు కోరరు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు అరుణ్ . కోల రాజేష్,యుగంధర్,నాగభూషం ,చలపతి ,ఇతర పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## సర్వే పూర్తి చేయకపోతే చర్యలు తప్పవు

### కేవీబీ పురం ఎంపీడీవో రాధా రాణి



కేవీబీ పురం : ప్రభుత్వం ఆదేశంతో నిర్వహిస్తున్న 12 రకాల సర్వేలను పూర్తి చేయకపోతే శాఖా పరమైన చర్యలు తప్పవని కె వి బి పురం మండలం ఎంపీడీవో రాదా రాణి హెచ్చరించారు. బుధవారం ఎంఏ రాజులు కండ్రిగ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం సర్వే నిర్వహినపై ప్రత్యేక దృష్టి పెట్టి వివరాలను రాబట్టారు సర్వే పెండింగ్ఉన్న నేపథ్యంలో సిబ్బందిని ఎంపీడీవో రాధా రాణి తీవ్రంగా మందలించారు. సర్వే పూర్తి చేయకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 19 సచివాలయాల్లో పెండింగ్ సర్వే పై సిబ్బంది దృష్టి పెట్టాలని ఎంపీడీవో రాధా రాణి తెలిపారు.

## ఘనంగా 892 శ్రీ బసవ జయంతి వేడుకలు



ఆలూరు : ఆలూరు పట్టణంలోని కోటవీధిలో భీమిలింగేశ్వర ఆలయం నుండి అరికేర రోడ్డు లో ఉన్నటువంటి మఠ్రి స్వామి మఠం వరకు ఎద్దులు బండ్లు పై శ్రీ బసవేశ్వర చిత్రపటం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం భీమిలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు మల్లికార్జున స్వామి, ఎర్ర స్వామి ఆధ్వర్యంలో స్వామి వరకు రుద్రాభిషేకం, కుంకుమార్చన, బిల్వ అభిషేకం నిర్వహించారు. అలాగే ఊరేగింపు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిలాహళ్ మల్లికార్జున స్వామి , గౌసిద్దయ్య స్వామి , శివ రుద్రయ్య స్వామి , యుగేందర్ స్వామి, విశ్వేశ్వరయ్య స్వామి, ఆలయ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుంది కూటమి ప్రభుత్వం.




: వరదయ్యపాలెం, మహిళలకు స్వయం ఉపాధి కల్పించి వారి అభ్యున్నతికి తోడ్పడుతూ మహిళా సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీడీఓ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం వరదయ్యపాలెం సచివాలయం1నందు శిక్షణ శిబిరాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు పి యుగంధర్ రెడ్డి,నాయకులు ప్రారంభించారు.సుమతి, పద్మ, కో ఆర్డినేటర్ లు జ్యోతి ప్రజ్వలన చేశారు. గ్రామాలలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించుటలో భాగంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన (టైలరింగ్) కుట్టు మిషన్ కేంద్రాలను తెదేపా మండల అధ్యక్షుడు పి యుగంధర్ ఏర్పాటు చేశారన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంరక్షణే ధ్యేయంగా,మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు,స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేసామని,వీరందరికీ 90 రోజులపాటు శిక్షణ అందించి అనంతరం ఉచితంగా కుట్టు మిషన్ అందించడం జరుగుతుందని తెలిపారు.డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ శిక్షణ శిబిరం నందు శిక్షణ పొందే వారందరూ నైపుణ్యాన్ని బాగా పెంపొందించుకోవాలని,నేటి తరానికి అనుగుణంగా అదునాతన డిజైన్ లతో కుట్టే విధంగా శిక్షణ పొందాలని,కచ్చితంగా విధిగా హాజరై శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పేద, మధ్యతరగతి



కుటుంబాల వారు మగవారి సంపాదన మీద మాత్రమే ఆధార పడకుండా వారికి చేదోడు వాదోడుగా ఉండేందుకు మహిళలు స్వయం ఉపాధి సంపాదించుకునే విధంగా ఈ శిక్షణ శిబిరాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అలానే డ్వాక్రా సంఘాల ద్వారా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు లోన్లు అందిస్తుందని,కేంద్ర ప్రభుత్వం కూడా మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు అందిస్తుందని మహిళలు వీటన్నిటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందడంతో పాటు మరి కొంతమందికి ఉపాధి చూపించే విధంగా ఆలోచన చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఓ బసిరెడ్డి,వార్డు మెంబెర్లు మునిభూషణమ్మ,ఫతాన్,సురేశ్ రెడ్డి,రమేష్ రెడ్డి,మోహన్ నాయుడు,నాగార్జున్,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# మే 1వ తేదీ నుండి కళారాధన ఉచిత శిక్షణా శిబిరం

. శిక్షకులతో ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

. 23 వ సంవత్సరం "కళా సాధన" పేరిట ఉచిత లలిత కళల శిక్షణా శిబిరాలు

. మే 1వ తేదీ నుండి 31 వరకు.

.మే 31వ తేదీ శిక్షణ పొందిన వారిచే ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు



నంద్యాల : కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో గత 23 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం ఈ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి మే 31 వ తేదీ వరకు "కళా సాధన -20 25" పేరిట నంద్యాల కే.ఎన్.ఎం. మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదన రావు,డాక్టర్ రవి కృష్ణ క్యాంపు కోఆర్డినేటర్ పత్తి రంగనాథ్ లు శిక్షణ శిబిరంలో శిక్షణ ఇచ్చే కోచ్ లతో ఏర్పాట్లపై బుధవారం కళారాధన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షకులు క్రమశిక్షణతో బాలలకు కళలలో సాధన చేయించాలని, వారిలో లలిత కళల పట్ల ఆసక్తిని పెంపొందించి వారిలో ఉన్న సృజనాత్మక శక్తుల్ని గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. శిక్షణ శిబిరం లో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం,వాద్యసంగీతంలో గిటార్,కీబోర్డ్,మిమిక్రీ,వెంట్రిలాక్విజం,చిత్రలేఖనం,చక్కటి చేతివ్రాత ,హస్తకళలు, సోప్ కార్వింగ్,ఫ్యాబ్రిక్ పెయింటింగ్,పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కవితా గానం,కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 22 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 31 వ తేదీన ముగింపు ఉత్సవం లో శిక్షణ పొందిన బాలబాలికల ప్రదర్శనలు రూపొందించాలని సూచించారు శిబిరంలో పాల్గొన్న ప్రతి వారికి ప్రశంసా పత్రం అందజేస్తామని,శిబిరంలో శిక్షణ పొందడానికి,ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదనీ, అవసరమైన అన్ని ఏర్పాట్లు కళారాధన చేస్తుందని,ఈ రకంగా పూర్తి ఉచితంగా, ఇన్ని అంశాలలో, ఇంతమంది శిక్షకులతో గత 25 సంవత్సరాలలో కోవిడ్ సమయంలో రెండు సంవత్సరాలు మినహాయించి 23 సంవత్సరాలు క్రమం తప్పకుండా నిర్వహించిన సంస్థ భారత దేశంలో కళారాధన మాత్రమేనని అన్నారు. వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక,వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కళారాధన యువజన విభాగం అధ్యక్షుడు మరియు శిబిరం ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంగనాథ్, కోచ్ లు గణేష్ ,కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని, ప్రజ్వల, మానస,రజాక్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రాజేంద్ర,బాల స్వామి,శివకుమార్, సతీష్ ,మధు, రాజా, తరుణ్, సీతారాం,రాజ్ కుమార్, సత్యనారాయణ, రామసుబ్బయ్య, వెంకట రాజు, ఫణి సాయి, దామోదర్, సమీర్, శబరి, నిలయ్ రాజ్ పాల్గొన్నారు. ఇతర వివరాలకు ఫోన్లో సంప్రదించాలని సూచించారు. నెంబర్లు:8309735050,9959307424.

# పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ

### -ఏపీయూడబ్ల్యూజే- ప్రైవేటు పాఠశాలల సంయుక్త నిర్ణయం



నంద్యాల: : రానున్న విద్యాసంవత్సరంలో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందిస్తామని నంద్యాల జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అంగీకరించాయి. ఏపీయుడబ్ల్యుజే నంద్యాల జిల్లా కమిటి ఆధ్వర్యంలో రామకృష్ణ, డిగ్రీ కళాశాల మినీ ఆడి టోరియంలో బుధవారం జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ (ఏపీపీఎస్) మరియు ఆంధ్రప్రదేశ్ అన్ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ఏపీయుఎస్ఎంఏ) ప్రతినిధులతో పాటు వివిధ పాఠశాలల యాజమాన్యాలు హాజరయ్యాయి. ముందుగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చలంబాబు మాట్లాడుతూ పాత్రికేయులకు ఏలాంటి జీత భత్యాలు ఉండవని, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ అధికారులు ఇచ్చే ప్రకటనల కమీషన్లు మాత్రమే ఉంటాయని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా పని చేస్తున్న పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. ఏపీపీఎస్ఏ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్. రాయలసీమ అధ్యక్షుడు దండె దస్తగిరి,



పడకండ్ల సుబ్రహ్మణ్యం, భాస్కర్, దస్తగిరిలు మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల్లో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందిస్తున్నామన్నారు. ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వచ్చిన ఏపీయుడబ్ల్యుజే ప్రతిపాదనను బడ్జెట్ పాఠశాలల యాజమాన్యాలు స్వాగతిస్తున్నాయని అన్నారు. బడ్జెట్ పాఠశాలలను ఎంతో కష్టంతో యాజమాన్యాలు నడుపుతున్నాయని, పాత్రికేయులు సహృదయంతో సహకరించాలని కోరారు. కుటుంబ సభ్యులే బడ్జెట్ పాఠశాలలను నిర్వహిస్తున్నాయన్న విషయాన్ని గమనించాలని అన్నారు. ఏపీయుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలతో పాటు కార్పొరేట్ పాఠశాలలు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందించాలని కోరారు. ప్రతి ఏడాది కొన్ని



యాజమాన్యాలు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ విషయంలో స్పష్టత ఇవ్వకపోవడం వల్ల పాత్రికేయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీజు రాయితీ విషయానికి వచ్చే సరికి కొన్ని యాజమాన్యాలు సరైన సమాధానాలు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ఏపీయుడబ్ల్యుజే విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ గణియా రాజకుమారి సానుకూలంగా స్పందిస్తున్నారని అన్నారు. గత డీఈవో సుధాకర్ రెడ్డి, ప్రస్తుత డీఈవో జనార్ధన్ రెడ్డి లు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందించే అంశంపై స్పష్టతలేని ప్రొసిడింగ్స్ ఇవ్వడం వల్ల గత ఏడాది పాత్రికేయుల పిల్లలు తీవ్ర ఇబ్బందులు పద్దారని అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారులతో మాట్లాడేందుకు ప్రయత్నించినా అందుబాబులోకి రాకపోవడం దారుణమని అన్నారు. ఈ ఏడాది ఒక ప్రణాళిక బద్ధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్ణయించాలని జిల్లా కమిటీ నిర్ణయం మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. కార్పోరేట్ పాఠశాలలైన నారాయణ, చైతన్య, భాష్యం, అలాగే ఎస్ డిఆర్, గుడ్ షెపర్డ్ ఎల్ కేఆర్ యాజమాన్యాలు పాత్రికేయుల పిల్లల ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. ఏపీయుడబ్ల్యుజే సభ్యుల పిల్లలు చదివే పాఠశాలల యాజమాన్యాలకు తమ అసోసియేషన్ తరుపున దరఖాస్తు అందించాలన్న బడ్జెట్, కార్పోరేట్ పాఠశాలల యాజమాన్యాల ప్రతిపాదనల మేరకు ఆయా యాజమాన్యాలకు అందిస్తామని అన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో కొంత మేర ఉచిత విద్య అందించాల్సి ఉంటుందని, ఆ జాబితాలో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ అందిస్తే పాత్రికేయుల కుటుంబాల్లో వెలుగులు నింపినవారు అవుతారన్నారు. ఈ సమావేశంలో ఏపీయూ డబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ఉస్మాన్, విజయ్ కుమార్, నారాయణ పాండే, కాంట్రాక్టర్ ఆరీఫ్, నాగేశ్వరరెడ్డి, దైవాదీనం, నెరవాటి రోహిత్, బోగేశ్వరరెడ్డి, వాసవి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ.

### (ఏపీయూడబ్ల్యుజే- ప్రైవేటు పాఠశాలల సంయుక్త నిర్ణయం)







ఆత్మకూరు . :నంద్యాల: రానున్న విద్యాసంవత్సరంలో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందిస్తామని నంద్యాల జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అంగీకరించాయి. ఏపీయుడబ్ల్యుజే నంద్యాల జిల్లా కమిటి ఆధ్వర్యంలో రామకృష్ణ, డిగ్రీ కళాశాల మినీ ఆడి టోరియంలో బుధవారం జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ (ఏపీపీఎస్) మరియు ఆంధ్రప్రదేశ్ అన్ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ఏపీయుఎస్ఎంఏ) ప్రతినిధులతో పాటు వివిధ పాఠశాలల యాజమాన్యాలు హాజరయ్యాయి. ముందుగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చలంబాబు మాట్లాడుతూ పాత్రికేయులకు ఏలాంటి జీత భత్యాలు ఉండవని, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ అధికారులు ఇచ్చే ప్రకటనల కమీషన్లు మాత్రమే ఉంటాయని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా పని చేస్తున్న పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. ఏపీపీఎస్ఏ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్. రాయలసీమ అధ్యక్షుడు దండె దస్తగిరి, పడకండ్ల సుబ్రహ్మణ్యం, భాస్కర్, దస్తగిరిలు మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల్లో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందిస్తున్నామన్నారు. ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వచ్చిన ఏపీయుడబ్ల్యుజే ప్రతిపాదనను బడ్జెట్ పాఠశాలల యాజమాన్యాలు స్వాగతిస్తున్నాయని అన్నారు. బడ్జెట్ పాఠశాలలను ఎంతో కష్టంతో యాజమాన్యాలు నడుపుతున్నాయని, పాత్రికేయులు సహృదయంతో సహకరించాలని కోరారు. కుటుంబ సభ్యులే బడ్జెట్ పాఠశాలలను నిర్వహిస్తున్నాయన్న విషయాన్ని గమనించాలని అన్నారు. ఏపీయుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలతో పాటు కార్పోరేట్ పాఠశాలలు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందించాలని కోరారు. ప్రతి ఏడాది కొన్ని యాజమాన్యాలు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ విషయంలో స్పష్టత ఇవ్వకపోవడం వల్ల పాత్రికేయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీజు రాయితీ విషయానికి వచ్చే సరికి కొన్ని యాజమాన్యాలు సరైన సమాధానాలు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ఏపీయుడబ్ల్యుజే విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ గణియా రాజకుమారి సానుకూలంగా స్పందిస్తున్నారని అన్నారు. గత డీఈవో సుధాకర్ రెడ్డి, ప్రస్తుత డీఈవో జనార్ధన్ రెడ్డి లు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందించే అంశంపై స్పష్టతలేని ప్రొసిడింగ్స్ ఇవ్వడం వల్ల గత ఏడాది పాత్రికేయుల పిల్లలు తీవ్ర ఇబ్బందులు పద్దారని అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారులతో మాట్లాడేందుకు ప్రయత్నించినా అందుబాబులోకి రాకపోవడం దారుణమని అన్నారు. ఈ ఏడాది ఒక ప్రణాళిక బద్ధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్ణయించాలని జిల్లా కమిటీ నిర్ణయం మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. కార్పోరేట్ పాఠశాలలైన నారాయణ, చైతన్య, భాష్యం, అలాగే ఎస్ డిఆర్, గుడ్ షెపర్డ్ ఎల్ కేఆర్ యాజమాన్యాలు పాత్రికేయుల పిల్లల ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. ఏపీయుడబ్ల్యుజే సభ్యుల పిల్లలు చదివే పాఠశాలల యాజమాన్యాలకు తమ అసోసియేషన్ తరుపున దరఖాస్తు అందించాలన్న బడ్జెట్, కార్పోరేట్ పాఠశాలల యాజమాన్యాల ప్రతిపాదనల మేరకు ఆయా యాజమాన్యాలకు అందిస్తామని అన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో కొంత మేర ఉచిత విద్య అందించాల్సి ఉంటుందని, ఆ జాబితాలో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ అందిస్తే పాత్రికేయుల కుటుంబాల్లో వెలుగులు నింపినవారు అవుతారన్నారు. ఈ సమావేశంలో ఏపీయూ డబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ఉస్మాన్, విజయ్ కుమార్, నారాయణ పాండే, కాంట్రాక్టర్ ఆరీఫ్, నాగేశ్వరరెడ్డి, దైవాదీనం, నెరవాటి రోహిత్, బోగేశ్వరరెడ్డి, వాసవి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలు లేకుండా రిటైర్డ్ కావడం అదృష్టం

అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పదవీ విరమణ

పొందిన ఎస్బీ ఎస్ఐ గురుమూర్తికి ఘనంగా సన్మానం



అనంతపురం : ఆరోగ్య సమస్యలు లేకుండా రిటైర్డ్ కావడం అదృష్టమని అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి అభిప్రాయపడ్డారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పదవీ విరమణ పొందిన ఎస్బీ ఎస్ఐ గురుమూర్తికి ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి పదవీ విరమణ పొందిన ఎస్ఐ గురుమూర్తికి వేసి శాలువాతో సత్కరించారు. జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ...ఎస్ఐ గురుమూర్తి పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన ఎస్ఐ సుమారు 35 సంవత్సరాలకు పైగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా పదవీ విరమణ చేస్తుండటం సంతోషమన్నారు. కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, ఎస్బీ ఎస్సైలు చౌదరి, వెంకటకృష్ణ మరియు ఎస్బీ సిబ్బంది, పదవీ విరమణ పొందిన ఎస్ఐ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వీలైనంత త్వరగా చేనేత సహకార ఎన్నికల కార్యాచరణ

రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవితతో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా భేటీ



అమరావతి : చేనేత సహకార సంఘాల ఎన్నికలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సూచించారు. చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన ఆర్పీ సిసోడియా అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా చేనేతల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు ఆత్మగౌరవంతో జీవనం సాగించడమే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు.ఇందుకనుగుణంగా పలు పథకాలను రూపొందించారన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనంత ఎక్కువ ప్రాజెక్టులు, నిధులు రాబట్టేలా చర్యలు తీసుకోవాలని సిసోడియా కు సూచించారు.

### గరిష్ట స్థాయిలో ఆప్కో విక్రయాలు

ఆప్కో ప్రక్షాళన చేపట్టాలని, చేనేత వస్త్రాలు విక్రయాలు పెరిగేలా చేనేత బజార్లు విస్తృతంగా నిర్వహించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియాకు మంత్రి సూచించారు. ప్రభుత్వ డిపార్ట్ మెంట్ల ఆర్డర్ల మేరకు త్వరితగతిన ఆప్కో ద్వారా క్లాత్ సప్లయ్ చేయాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సాంఘిక, గిరిజన సంక్షేమ హాస్టళ్లకు దుప్పట్లు, టవళ్లు, ఇతర అవసరాలకు అవసరమయ్యే క్లాత్ ను అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన క్లాత్ కు సంబంధించి ఆర్డర్లు సేకరించి, ఆప్కో ద్వారా సప్లయ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సిసోడియాను కోరారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో పెద్ద పెద్ద నగరాల్లో చేనేత బజార్లు నిర్వహించాలని, రాష్ట్రంలో క్లస్టర్ల ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహణకు సిద్ధమవ్వాలన్నారు. ఇందుకు కోసం సాసైటీ బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు. చేనేతలు జీవనం సాగించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని, ఆయన ఆశయ సాధనకు ప్రాధాన్యమివ్వాలని మంత్రి సవిత స్పష్టం చేశారు. రాష్ట్రంలో హస్త కళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా లేపాక్షిని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని తెలిపారు. కష్టపడుకు ఆకట్టుకునేలా హస్త కళారూపాల తయారీకి కళాకారులకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందజేయాలన్నారు. ముఖ్యంగా వెదురు, అరటి ఫైబర్ తో తయారయ్యే కళారూపాలను నేటి అభిరుచులకు అనుగుణంగా రూపొందించేలా చూడాలని సిసోడియాకు మంత్రి సవిత సూచించారు.

## లింగాయత్ సంప్రదాయాన్ని రూపొందించడంలో బసవేశ్వరుడు కీలక పాత్ర పోషించాడు

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి : లింగాయత్ సంప్రదాయాన్ని రూపొందించడంలో బసవేశ్వరుడు కీలక పాత్ర పోషించాడు అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కన్వెన్షన్ హాల్ నందు జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో 894వ బస వేశ్వరుడు జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, బసవేశ్వరుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయ సారథి, టూరిజం అధికారి మరియు డిఆర్డిఏ నరసయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో బసవేశ్వరుడు ఒకడు. ఇతనిని బసవన్న, బసవుడు. విశ్వ గురువుని పిలుస్తారు. అన్నమయ్య, వేమన, వీర బ్రహ్మం భావాలలో విప్లవాత్మక మార్పులు రావడానికి పరోక్షంగా బసవేశ్వరుని కారణమని తెలిపారు. కాయమే( శరీరం) కైలాసమని చాటి క్రమ జీవులకు అత్యంత గౌరవం తీసుకువచ్చారు. బసవేశ్వరుని జీవిత గాధను పాల్కురికి సోమనాథుడు రచించిన బసవ పురాణం తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధమయ్యింది, దేవుడికి ప్రజలకు మధ్య పూజారుల అవసరం లేదు , భక్తి కన్నా సత్ప్రవర్తన ముఖ్యం, యజ్ఞ యాగాలు మూఢనమ్మకాలు పూర్తిగా వ్యతిరేకించాడు, విగ్రహారాధనను వ్యతిరేకించారు , ప్రజలకు అందుబాటులో ఉండే రీతిగా వచనాలు రాశాడు. వీటిలో సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడేది సాహిత్య పరంగా కూడా బసవేశ్వరుని వచనాలకు చక్కని గౌరవం లభించింది. ఇతడు మొత్తం 64 లక్షల వచనాలు కూ కూర్చినట్లు ప్రతీతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఏవో వెంకటనారాయణ, టూరిజం అధికారి ప్రతాప్, డి ఆ పి ఆర్ ఓ వేలాయుధం, కలెక్టరేట్ అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిట్టూరు గ్రామస్తులు కలిసికట్టుగా, స్వేచ్ఛగా జీవించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా యల్లనూరు మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఐ.ఏ.ఎస్. అసిస్టెంట్ కలెక్టర్, తదితరులు



అనంతపురం, : నిట్టూరు గ్రామస్తులు కలిసికట్టుగా, స్వేచ్ఛగా, శాంతియుతంగా జీవించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. బుధవారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా యల్లనూరు మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఐ.ఏ.ఎస్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, తదితరులు పర్యటించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల జిల్లాలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని అక్కడ పౌరహక్కుల దినోత్సవం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖల అధికారులు, పోలీసు వారు పాల్గొంటారన్నారు. గ్రామంలో పరిస్థితులు ఎలా ఉన్నాయి అనేది నేరుగా మాట్లాడుకోవాల్సిన అంశమని, రాజ్యాంగం చెప్పినటువంటి గ్రామగ్రామాన, వార్డుల్లో అదే జరుగుతోందా, అలా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో ప్రివెన్షన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పోలీస్ స్టేషన్ వారిగా వివరాలు సేకరించాలని సోషల్ వెల్ఫేర్ డిడి ని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ వారిగా, మండల వారీగా కేసుల వివరాలు సేకరించి ఏ మండలంలో ఎక్కువ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయో ఆ మండలానికి తాను, జిల్లా ఎస్పీ వెళ్లడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక గ్రామానికి వెళ్లి ఎందువల్ల అక్కడ గొడవలు జరుగుతున్నాయనేది మాట్లాడుకుందామని, గ్రామంలో రచ్చబండపై తాము కూర్చుంటామని, అధికారికంగా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే తాము చేస్తామని, లేదా పెద్దవాళ్లు మాట్లాడుకోగలిగే సమస్యలు పరిష్కరించుకుంటారా అంటే అది చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని చాలా సీరియస్ గా తీసుకుందన్నారు. ప్రతి గ్రామంలోనూ స్మశాన వాటిక ఉండాలన్నారు. గ్రామంలో వివిధ కులాల నమ్మకాలను గౌరవిస్తూ స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించడం చేయాలని ఆర్డీఓకు సూచించారు. చనిపోయిన వారికి స్మశాన వాటిక లేకపోవడం బాధాకరమని, అలాంటివి జిల్లాలో ఎక్కడ ఉండకూడదని, ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇందుకోసం పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. గ్రామంలో ఎస్సీలు, ఎస్టీ తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలన్నారు. గ్రామస్తుల భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను తహసిల్దార్ కు అందించాలని, తహసిల్దార్ తనకు అందిస్తారని, ప్రతి ఒక్క అర్జీని చదివి వాటి పరిష్కారంపై అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని, అర్జీలు మళ్ళీ ఈ ఆఫీసులో నమోదై సంబంధిత అధికారికి వెళ్తాయని, వాటిని తప్పనిసరిగా పరిష్కారం చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు భూమి సమస్యల పరిష్కారం చేద్దామనుకుంటే ఖచ్చితంగా పరిష్కారం చేయగలుగుతారని, భూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు ఇస్తున్నామని, రెవెన్యూ అధికారులు ఆ దిశలోనే పనిచేస్తున్నారన్నారు. సమాజానికి కులానికి సంబంధించిన వారు చదవడానికి ఆర్థిక స్థోమత లేకపోతే వారికి అనంత ఆణిముత్యాలు కార్యక్రమం కింద ఆర్థిక సహాయం అందిస్తామని, నైపుణ్యం ఉన్నవారు ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సెల్ కు ప్రత్యేక డీఎస్పీని నియమించాలని కోరారు. పౌర హక్కులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. డివిఎంసి మెంబర్లు ఇమామ్, ఎల్లన్న మాట్లాడుతూ గ్రామంలో కులమతాలు పాటించకుండా అందరూ కలిసి శాంతిని కాపాడాలన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు ఎస్సీ, ఎస్టీలకు సమానంగా పాటించాలని, ఎస్సీ కాలనీలో నీటి సమస్య ఉందని, వాటర్ ట్యాంక్ నిర్మించాలని, స్మశాన వాటికకు రహదారి ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్డీఓ కేశవనాయుడు మాట్లాడుతూ గ్రామంలో కొన్ని భూ సమస్యలు ఉన్నాయని, వాటిని చట్ట ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ తదితరులు గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని పుష్పలత %ు/8% బాలరాజు ఇంటికి వెళ్లి గ్రామంలో ఎన్ని ఏళ్ల నుంచి ఉంటున్నారు, అందరూ కలిసిమెలిసి ఉంటున్నారా, సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలను బాగా చదివించాలని సూచించారు. వారింట్లో మంచినీరు తాగారు. తదనంతరం గ్రామంలోని వీధుల్లో తిరిగారు. గ్రామంలో మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా సిసి డ్రైన్ నిర్మించాలని ఎంపీడీవోను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విలేజ్ మ్యాప్ చూసి ఎవరెవరు రోడ్డును ఆక్రమించుకున్నారో చూసుకుని సర్వే చేసి తొలగించాలని, ఇందుకు అందరూ సహకరించాలన్నారు. ఆ తర్వాత గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ శారద, ఎంపిటిసి శ్రీదేవి, ఎంపీపీ పూజారి గంగాదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డివిఎంసి మెంబర్లు ఇమామ్, ఎల్లన్న, తహసిల్దార్ శేషారెడ్డి, ఎంపీడీవో వాసుదేవ రెడ్డి, వీఆర్వో వినోద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఆర్డీటీ ఎఫ్.సి.ఆర్.ఏ అంశం

సీఎంని కలిసి వివరించిన ఎమ్మెల్యేలు

కాలువ, పరిటాల సునీత, ఇతర ఎమ్మెల్యేలు

ఆర్డీటీకి నిధులు ఆగితే ఎంత నష్టమన్నది వివరించిన ఎమ్మెల్యేలు

కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్ని అంశాలు వివరించిన ఎమ్మెల్యే

ఈ అంశంపై ఢిల్లీకి లేఖ రాస్తానని, వ్యక్తిగతంగా మాట్లాడుతానన్న ముఖ్యమంత్రి



విజయవాడ : గత కొన్ని రోజులు జిల్లాలో ఆందోళన కల్గిస్తున్న ఆర్డీటీ ఎఫ్.సి.ఆర్.ఏ అంశం ముఖ్యమంత్రి వద్దకు వెళ్లింది. ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఇతర ఎమ్మెల్యేలు విజయవాడలో ముఖ్యమంత్రిని కలిశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి.. ఆర్డీటీ సంస్థకు నిధులు ఆగడం వలన తలెత్తే ప్రమాదం గురించి వివరించారు. జిల్లాలో విద్య, వైద్యం, క్రీడలు, ఇతర సంక్షేమ, అభివృద్ధి కోసం ఆర్డీటీ ఎంతో చేస్తోందని ఎమ్మెల్యేలు కాలువ, పరిటాల సునీత, సురేంద్ర, శ్రావణి, ప్రసాద్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ సంస్థ కార్యకలాపాలు ఆగితే వేలాది కుటుంబాలు ఇబ్బంది పడుతాయని అంతేకాకుండా 3వేల మంది ఉద్యోగాలు కోల్పోతారని కాలువ శ్రీనివాసులు తెలిపారు. చాలా కుటుంబాలు ఆర్డీటీ మీద ఆధారపడ్డారని.. ప్రస్తుతం పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించే పథకం కూడా ఆగిపోతుందన్నారు. మొత్తం అన్ని అంశాలు విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు..ఆర్డీటీ గురించి నాకు కూడా బాగా తెలుసునని.. నిస్వార్థంగా సేవలందించే ఆ సంస్థకు నిధులు ఆగకుండా చూస్తామన్నారు. దీని పై కేంద్రానికి లేఖ రాయడంతో పాటు వ్యక్తిగతంగా కూడా మాట్లాడుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అంతే కాకుండా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ద్వారా మీరంతా ఢిల్లీలో హోం మంత్రి అమిత్ షాని కలిసి పరిస్థితిని వివరించాలన్నారు. ఆర్డీటీని మరోసారి ఎఫ్.సి.ఆర్.ఏ కోసం దరఖాస్తు చేసుకోవడమా లేక మరో మార్గమా అన్నది చూదాలన్నారు. అప్పటి వరకు ఆర్డీటీ నిధుల వినియోగానికి ఎలాంటి ఆటంకం లేకుండా చూస్తామని ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినట్లు కాలువ శ్రీనివాసులు తెలిపారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆర్డీటీ సేవలు ఎప్పటిలాగే కొనసాగుతాయని.. ఇందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కూడా ఈ విషయంలో చాలా సానుకూలంగా ఉన్నారని.. ఇదే అంశంపై పరిటాల శ్రీరామ్ గతంలో రెండు సార్లు ఢిల్లీ వెళ్లి మాట్లాడారన్నారు. త్వరలోనే అందరూ మంచి వార్త వింటారని ఎమ్మెల్యే సునీత అన్నారు

# పేకాటలు, కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్.

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ ఆదేశాలతో అయ్యన్నపేట గ్రామంలో పేకాట నిర్వాహకులపై వన్ టౌన్ సిఐ ఆధ్వర్యంలో రైడ్ పేకాట ఆడుతున్న 9మందిని అరెస్టు చేసి, 9 మొబైల్ ఫోన్లు, రూ.95.390/-ల నగదు సీజ్ చేసిన వన్ టౌన్ పోలీసులు

గతంలో పేకాట ఆడుతూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్.




విజయనగరం : విజయనగరం పట్టణం అయ్యన్నపేటలో ఒక విశ్రాంత భవనంలో ఏప్రిల్ 29న రాత్రి పేకాట ఆడుతున్న వారిపై విజయనగరం వన్ టౌన్ ఇన్స్పెక్టరు ఆధ్వర్యంలో రైడ్ నిర్వహించి, పేకాట ఆడుతున్న 9మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 9 మొబైల్ ఫోన్లు, రూ.95,390/-ల నగదును సీజ్ చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఏప్రిల్ 30న తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - జిల్లాలో ఎక్కడా ఆర్గనైజ్డ్ గా పేకాట జరగకూడదని, ఎవరైనా పేకాట నిర్వహిస్తూ, పట్టుబడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు.విజయనగరం పట్టణం అయ్యన్నపేటలోని ఒక విశ్రాంత భవనంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లుగా ఏప్రిల్ 29న రాత్రి వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో విజయనగరం వన్ టౌన్ ఇన్స్పెక్టరు ఎస్.శ్రీనివాస్, ఎస్ఐ సురేంద్ర నాయుడు మరియు ఇతర పోలీసు బృందంతో రైడ్ చేసి, పేకాట ఆడుతున్న 9మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 9 మొబైల్ ఫోన్లు, రూ.95,390/- ల నగదు, పేక ముక్కలను సీజ్ చేసామన్నారు. నిర్భందిత వారిందరూ పట్టణంలో వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తూ, జీవిస్తున్నారని, గతంలో కూడా వీరంతా పలుమార్లు వివిధ పోలీసు స్టేషను పరిధిలో పేకాట ఆడుతూ పట్టుబడ్డారన్నారు. ఓపెన్డ్ గా పేకాట ఆడుతున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీవకుల్ జిందల్ హెచ్చరించారు.జిల్లాలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముందస్తుగా సమాచారం సేకరించి, డ్రోన్ తో దాడులు నిర్వహించి, అసాంఘిక శక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు చేపడుతున్నామన్నారు. గత నాలుగు మాసాల్లో జిల్లా వ్యాప్తంగా పేకాట, కోడి/గొర్రె పందాలు ఆడుతున్న వారిపై దాడులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం దాడులు నిర్వహించి, పేకాట ఆడిన 522 మందిపై 90 కేసులు నమోదు చేసి, రూ.17.49 లక్షల నగదు సీజ్ చేసామన్నారు. అదే విధంగా కోడి పందాలు ఆడుతున్న 145 మందిపై 28 కేసులు నమోదు చేసి, 65 కోడి పుంజులు, 4 గొర్రె పోతులు, రూ.1.16 లక్షల నగదు సీజ్ చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.విజయనగరం పట్టణం అయ్యన్నపేటలో నిర్వహించిన పేకాట రైడ్లో వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్, ఎస్సై సురేంద్ర నాయుడు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పి యం విశ్వకర్మ యోజన అర్బన్ ప్రాంతంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

సింగల్ డిస్క్ పోర్టల్ లో ఎలాంటివి పెండింగ్ ఉండకూడదు

జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



పుట్టపర్తి : జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డి ఐ ఈ పి సి ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి పాటుపడాలని ఉద్యోగ పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధిపథంలోకి తీసుకురావాలని సూచించారు. ?పెండింగ్ లో ఉన్న అన్నిదరఖాస్తులను నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని తెలిపారు , సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్ సమీక్ష 21 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. ఏపిఐఐసి 1, దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. ఏపీ ని సి బి 18 దరఖాస్తులు ముందుకు పంపబడ్డాయి మరియు ఒక దరఖాస్తు డిపార్ట్మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైర్ సర్వీస్ 1 పెండింగ్ లో ఉన్నాయి. ఎం ఎస్ ఎం ఈ యొక్క 20 క్లెయిమ్ లకు పారిశ్రామిక ప్రోత్సాహకాల మంజూరు పెండింగ్ లో ఉంది. పెండింగ్ లో ఉన్న అన్ని అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు.పియం విశ్వకర్మ యోజన పథకం కింద పట్టణ స్థాయిలో స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అర్హుల నుండిదరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమం అమలుపై, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని, డిపిఓ సమంత, ఎల్ డి ఎం రమణ కుమార్, కర్మ గారాల శాఖ అధికారి కె కృష్ణమూర్తి, జిల్లా ఫైర్ ఆఫీసర్ హేమంత రెడ్డి,డీఎస్పీ ప్రతినిధి వెంకటరమణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సుడిగాలి పర్యటన

పలు వివాహాలు నూతన గృహప్రవేశ శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి నియోజకవర్గంలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పల్లె



పుట్టపర్తి : మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని బుక్కపట్నం గ్రామానికి చెందిన గొర్ల రమాదేవి, గొర్ల చెన్న కృష్ణ, పుత్రిక లక్ష్మి, ప్రవీణ్ కుమార్, ల వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు మాజీ మంత్రి పల్లె. నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని వీరఆస్తన్నపల్లి గ్రామానికి చెందిన మోపురిహరి, మోపురి భవ్య, ల, నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి పల్లె. నూతన గృహప్రవేశంలో వేదమంత్రాలతో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ని పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన గృహప్రవేశానికి హాజరైన పలువురిని మాజీ మంత్రి పల్లె ఎంతో ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామంలో వెలసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి

# దర్శించుకున్న గ్రామ ప్రజలు



ఆమదాలవలస నియోజకవర్గం : ఆమదాలవలస మండలం సైలాడ పంచాయతీ దివంజిపేట గ్రామంలో వెలసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా స్వామివారికి చందనం తొలగించి నిజస్వరూప దర్శనం భక్తులకు కల్పించారు. స్వామివారికి క్షీరాభిషేకం



పంచామృతాభిషేకం నారి కళాభిషేకం సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి నిజస్వరూపు దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలించారు. ఈ ఆలయాన్ని పూర్వీకులు నిర్మించాలని ప్రతీతి స్వామివారి ఆలయం ముందు ఒక నుయ్యి ఉన్నది అందులో స్వామివారి పాదాలు కనిపిస్తాయి. స్వామివారికి చందనం తయారుచేసి అలంకరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారని ఆలయ అర్చకులు మురపాక ప్రకాష్ శర్మ, రాహుల్ శర్మ, నవీన్ శర్మలు తెలిపారు. ఆలయ ధర్మకర్తలు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు ప్రత్యేక పూజలు చేశారు.

## కశ్మీర్ పహల్గామ్ హత్యాకాండ శేరిలింగంపల్లిలో శాంతి ర్యాలీ




శేరిలింగంపల్లి: : శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్లో నిరపరాధులైన పౌరులపై జరిగిన క్రూరమైన హత్యాకాండ, మన దేశ సార్వభౌమత్వంపై మరియు శాంతి స్ఫూర్తిపై దాడి. ఈ క్రూర తీవ్రవాద చర్యలు దేశం యొక్క మనస్సాక్షిని కుదిపాయి. హత్యకు గురైన వారి స్మృతికి ఘనంగా శాంతి ర్యాలీ నిర్వహించారు. తీవ్రవాదాన్ని ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్. లిలి"ఈ క్రూరమైన హత్యాకాండ భారతీయత్వానికి చర్య. ప్రభుత్వం వెంటనే కఠినమైన చర్యలు తీసుకొని, దేశ సురక్షితత్వాన్ని నిర్ధారించాలి. మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని, బాధిత కుటుంబాలకు మనస్పూర్తిగా సానుభూతి తెలియజేస్తున్నాను.

## ఏ ఏ ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# పహల్గాం మృతులకు ఘన నివాళి..



శేరిలింగంపల్లి: : కాశ్మీర్ పహాల్గాం లోని ఉగ్రవాదుల దాడిలో అమరులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ.. ఏ ఏ ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పహాల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. గ్లూమోహర్ ట్రాఫిక్ సిగ్నల్స్ నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు శాంతి ర్యాలీలు చేరుకున్నాయి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు అక్కడ కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో ఫౌండేషన్ సభ్యులు, యువత పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతి పై ధ్వజమెత్తారు. హిందువా కాదా అని తెల్చుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని.. ఈరోజు కాశ్మీర్ లోని పహాల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. సమాజంలోని ప్రతి వర్గం వారు ఈ దుశ్చర్యను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో మనకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు. వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేసుకుంటూ ఒకసారి హిందువులంతా ఒకటైతే వాళ్ళ పరిస్థితి ఏంటో తెలుసుకోమని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం రఘు, మహేందర్ సింగ్, నేమదేవ్, సర్వేష్, ఏశ్వంత్, నిఖిల్, తరుణ్ గౌడ్,కార్తీక్, రఘు యాదవ్, రాకేష్, బన్నీ, సాయి చారీ, శ్రవణ్ తదితరులు పాలుగోన్నారు.



## అలిగేరి వెంకటేష్

## పుట్టినరోజు సందర్భంగా చీరలు పంపిణీ.

శేరిలింగంపల్లి: : శేరిలింగంపల్లి నియోజక వర్గం చందానగర్ డివిజన్, గంగారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, అత్యంత ఆప్తులు అలిగేరి వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి బిజెపి కంటేస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ నియోజకవర్గ పరిధిలోని బిజెపి సీనియర్ నాయకులు మరియు స్థానిక పెద్దలు తమ్ముళ్లు అందరితో కలిసి పాల్గొనడం జరిగింది.

## ముత్యాల పోచమ్మ అమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో

# ముఖ్యఅతిథిగా పాల్గొన్న బండి రమేష్...



కూకట్పల్లి: : అల్లాపూర్ డివిజన్ పర్వత నగర్ పేస్ 2లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ముత్యాల పోచమ్మ అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ఆలయంలో గత మూడు



రోజులుగా వేద బ్రాహ్మణులు హెూమాలు, వివిధ క్రతువులు నిర్వహించారు ఈరోజు భక్తులకు పెద్ద ఎత్తున అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం , ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజపుత్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులు అమర జీవుల సమస్మరణ వారోత్సవాలు...




నారాయణఖేడ్: : నారాయణఖేడ్ ఐబి లో ఎం సిపిఐ యు అమరవీరులు అమర జీవుల సమస్మరణ వారోత్సవాల సందర్భంగా ఎం సి పి ఐ యు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ వి తుకారాం నాయక్ అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టింకటి కుమార్. తుకారాం నాయక్ మాట్లాడుతూ. ఏప్రిల్24 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎం సి పి ఐ యు నాయకత్వంలో పనిచేస్తూ ప్రజా కార్యక్రమాలలో పాల్గొని వివిధ కారణాల వల్ల అమరులైన వారికి స్మరించుకుంటూ అమరవీరులు అమరజీవులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్. ఎండి గౌస్. కామ్రేడ్ తాంద్ర కుమార్. కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ప్రజా పోరాటంలో పాల్గొని ప్రజా ఉద్యమాల అమర జీవుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్మించి సమసమాజ స్థాపన కోసం పోరాడాలని అప్పుడే అమరవీరుల అమర జీవుల ఆశయాలను నెరవేర్చిన వాళ్ల అవుతామని చెప్పారు ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు. ప్రశాంత్. అరవింద్. జాన్సన్. గణేష్. అభిషేక్. రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి

## వార్షికోత్సవ లోగో ను ఆవిష్కరించిన జస్టిస్ చంద్రకుమార్

### నేటి తరానికి ఓంకార్ ఆదర్శం జస్టిస్ చంద్రకుమార్



హైదరాబాద్: : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో, చట్టసభ శాసనసభ లో ఓంకార్ పాత్ర నేటి రాజకీయాల్లో అందరికీ ఆదర్శం అని రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్ర కుమార్ అన్నారు. ఓంకార్ భవన్ బాగ్ లింగం పల్లి లో ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ లోగో ను జస్టిస్ చంద్ర కుమార్ యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె మల్లేష్, తుడుం అనిల్ కుమార్,పల్లె మురళి,ఎ.కిష్టయ్య, కర్ర దానయ్య ల తో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ... ఓంకార్ రాజకీయాలను సేవ గా భావించి ప్రజల కోసం అహెూరాత్రులు పోరాడిన నేత అని, శాసనసభ లో ఓంకార్ అనేక ప్రజా సమస్యలపై ముందు తాను అధ్యయనం చేసి ఆ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడె వారిని, అవసరం అయితే వాయిదా తీర్మానాలు పెట్టే వారు అని ఓంకార్ అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పే పరిస్థితి ఉండేది కాదు అని, ఓంకార్ అసెంబ్లీ లో సకల వర్గాల సంక్షేమం కోసం యావత్ రాష్ట్ర ప్రజలందరి సమస్యలపై పోరాడిన నాయకులు అని అలాంటి నాయకుని శతజయంతి వార్షికోత్సవాలు నిర్వహణ నేటి తరానికి స్పూర్తి ఇస్తుంది అని, ఓంకార్ గారు నిర్మాణం చేసిన ప్రజా పోరాటాల మార్గం లో వేగవంతమైన మరిన్ని ప్రజా పోరాటాల నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యంసిపిఐ ( యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ.. అసెంబ్లీలోనే కాకుండా. కామ్రేడ్ ఓంకార్ భూమి,భుక్తి, విద్య, వైద్యం, సామాజిక న్యాయం కోసం చట్ట సభల వెలుపల కూడా అనేక సమరశీల ప్రజా పోరాటాలు నిర్మాణం చేశారు అని పార్లమెంటు - పార్లమెంటేతర ఉద్యమాలు ఎలా నిర్మాణం చేయవచ్చో ఆచరించి నిర్మాణం చేసి చూపిన పీడిత జన నేత కామ్రేడ్ ఓంకార్ అని ఆ మహెూన్నత నేత శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ మే 12 న వరంగల్ జిల్లా మచ్చాపూర్ వద్ద నిర్మాణం అయిన వారి సంస్మరణ కోసం ఆసియా ఖండంలో లోనె అతి పెద్ద స్తూపం వద్ద ప్రారంభ సభ ఉంటుంది అని ఈ సభకు కవులు, కళాకారులు, వామపక్ష కమ్యూనిస్టు పార్టీ ల రాష్ట్ర నేతలు హాజరవుతున్నారు అని దీన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.




## సదాశివపేటలోని చందాపూర్ లో

# బసవేశ్వరుని జయంతి వేడుకలు...



,సదాశివపేట్: : సమాజంలో ప్రేమ దయ సమానత్వం ఉండాలని మహాత్మ బసవేశ్వరుని బోధనలు ప్రతి ఒక్కరు అనుసరించాలని చందాపూర్ వీరశైవ సమాజం అధ్యక్షుడు కరచర్ల చంద్రమౌళి అన్నారు . బుధవారం సదాశివపేట మండల పరిధిలోని చందాపూర్ లో 892మహాత్మ బసవేశ్వరుని జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వీరశైవ సమాజం సభ్యులు నాయకులు పూలమాలు అర్పించి జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అయ్యప్ప స్వామి , వీరశైవ సమాజం సభ్యులు పాల్గొన్నారు.

## భూ భారతి నూతన రెవెన్యూ చట్టం పై

## సాంస్కృతిక సారథి కళాకారుల కళాప్రదర్శనలు.



సంగారెడ్డి: : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి నూతన రెవెన్యూ చట్టం 2025 పై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాల మేరకు, జిల్లా పౌర సంబంధాల శాఖ పర్యావేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం బుధవారం గుమ్మడిదల, జిన్నారం మండల కేంద్రాలలో పాటలు పాడి సభికులను ఆకట్టుకున్నారు. దాదాపు జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో గత పన్నెండు రోజుల పాటు ఆట, పాట, మాట ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. స్వయంగా భూ భారతి చట్టం పై సంగారెడ్డి జిల్లా సాంస్కృతిక సారథి 18 మంది కళాకారులు పాటలు రాసి పాడి ఉన్నత అధికారుల నుండి ప్రశంసలు పొందారు. వివిధ మండల కేంద్రంలో కళాకారుల పాటలను విన్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కళాకారులను అభినంచిచారు. ఈ కార్యక్రమంలో కళాకారుల జిల్లా టీమ్ లీడర్ అయిదాల సునీల్ తో పాటు నీరుడి దుర్గేశ్, డప్పు రమేష్, ఏర్పుల వినేష్, భామిని నవీన్, సంబరబోయిన మల్లేష్, గౌని శంకర్ మరియు పటేల్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ ప్రాంభోత్సంకి

# విచ్చేసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.




శేరిలింగంపల్లి: : పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ,శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్. వాహన వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించడం కోసం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్ ను యజమానులు, స్థానిక కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ప్రజా సేవతో పాటు పదిమంది కి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వ్యాపారాన్ని వృద్ధి చేయడం కోసం గంగాధర్ రెడ్డి చేస్తున్నా సేవలు అభినందనియమని తెలిపారు. ప్రజా సేవలో రాణించినట్లే వ్యాపారం లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బీపీసీఎల్ హైదరాబాద్ చెర్లపల్లి, టెరిటరీ మేనేజర్ రాజ్ సాంచ్, మరియు టెరిటరీ కో ఆర్డినేటర్, కార్తీక్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,పలువురు ప్రముఖులు,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, బీజేపీ శ్రేణులు, భక్తులు,గోపనపల్లి గ్రామం వాసులు, మహిళలు, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా

## ప్రభుత్వం..కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి:: శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, రంగారెడ్డి జిల్లా ఆర్డిఓ.....ఆధ్వర్యంలో భూ భారతి చట్టం - 2025 అవగాహనా సదస్సు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూ భారతి - కొత్త ఆర్ ఓ ఆర్ చట్టమని అందులో భాగంగా భూమి హక్కులు భద్రం.. భూ సమస్యల సత్వర పరిష్కారం.. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు అని పేర్కొన్నారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...భూ భారతి చట్టం.. రైతుల చుట్టమని అన్నారు. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం భూధార్ కార్డుల జారీ చేస్తుందని, రైతులకు ఉచిత న్యాయ సహాయం చేసే విధంగా వెసులుబాటు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తదితర డివిజన్ల కార్పొరేటర్లు, జిహెచ్ఎంసీ అధికారులు, స్థానిక సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అనంతసాగర్ లో పహల్గాం మృతులకు నివాళి




సదాశివపేట్ : జమ్మూ కాశ్మీర్లోని పేల్గామ్ లో పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన మారణ హెూమాన్ని నిరసిస్తూ అనంత సాగర్ లో కులమతాలకు అతీతంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. బుధవారం రాత్రి కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ లో జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం లో టూరిస్ట్ లపై ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం నుండి గ్రామంలోని పలు కాలని లా మీదుగా కుల మాతాలకు అతీతంగా కోవొత్తుల ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదులు జరిపిన దాడిలో చనిపోయిన వారికి గ్రామస్తులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు .

## సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో విషాదం బాధాకరం

### కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం

### శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల జయరాం



ఆమదాలవలస నియోజకవర్గం: : హిందువుల ఆరాధ్యదైవం సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో జరిగిన పెను విషాదం బాదాకరమని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల జయరాం ఆవేదన వ్యక్తం చేసారు. ఈమేరకు మృతిచెందిన కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం వద్ద గోడ కుప్ప కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడం, పలువురు గాయపడడం అత్యంత విచారకరమని అన్నారు. స్వామివారి నిజరూప దర్శనానికి వచ్చిన భక్తులు ఇలాంటి దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం బాధాకమన్నారు.ఇటీవల కలియుగ ప్రత్యక్ష దైవం అయిన శ్రీవారి వైకుంఠ దర్శనం టోకెన్లు జారీ కేంద్రం వద్ద తొక్కిసలాట ఘటన మరువక ముందే నేడు సింహాచలం చందనోత్సవంలో ఏడుగురు భక్తులు మృతి చెందటం హైందవ సమాజానికి తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా కొల్ల జయరాం తెలియజేశారు

## మాజీ సీఎంను కలిసిన కృష్ణదాస్, రవికుమార్, రమేష్



ఆమదాలవలస నియోజకవర్గం : : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ఆమదాలవలస నియోజక వర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, ఆమదాలవలస మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ కలిశారు. అలాగే ఆమదాలవలస నియోజకవర్గం సమస్యలపై కూడా చర్చించారు. అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జగ న్మోహన్రెడ్డి సూచించారు. కూటమి ప్రభుత్వ వైఫ ల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాల న్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని జగనన్న హామీ ఇచ్చారని రవికుమార్ తెలిపారు.

## "రుచి టిఫిన్స్ స్నాక్స్" ను ప్రారంభించిన

## శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి: : శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ పరీక్ ప్లాజా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "రుచి టిఫిన్స్ %డ% స్నాక్స్" టిఫిన్ సెంటర్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... నాణ్యతతో కూడిన అల్పాహారాన్ని వినియోగదారులకు అందిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఫిన్ సెంటర్ యాజమానులు అప్పారావు, వెంకటేశ్వరావు, వెంకట్ రావు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, హరి గుప్త, తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేట్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో

## అఖిల భారత బీసీ సేన బహుజనుల కార్యక్రమం....




, శేరిలింగంపల్లి: : అంబర్ పేట్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన. అఖిల భారత బీసీ సేన బహుజనుల ముచ్చట్ల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి దాదాపుగా 33 జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది అన్ని కులాల బహుజన నాయకులు పాల్గొనడం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులు సినీ నిర్మాత చిన్న శ్రీశైలం యాదవ్ ప్రజా గాయకుడు గద్దర్ తనయుడు సూర్యం అన్న మరియు ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ ఎంపిటిసి రాములు యాదవ్, కటారి అంజయ్య యాదవ్, బహుజన నాయకులు అందెల కుమార్ యాదవ్ మొర్రి లింగం అంజయ్య యాదవ్ సుధాకర్ యాదవ్ బహుజన కళాకారుడు గణేష్ పాటల రచయిత అశోక్ అన్నగ బీసీ, ఏ స్సీ,ఏ స్టీ మైనార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అఖిలభారత బిసి సేన ఆధ్వర్యంలో బహుజనులు అందరూ ఏకమై బహుజన రాజ్యాధికారం సాధించడానికి ముందుకు కొనసాగుతామని ఈ బహుజన రాజ్యంలో కుల మతాలకు అతీతంగా అందరినీ సమానంగా చూస్తూ అన్ని కులాల నుండి నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం, గుర్తింపు లేని కొన్ని జాతి జాతులను సమాజంలో మేలు కొలుపుతాము, అఖిల భారత బీసీ సేన ఆధ్వర్యంలో బీసీల బహుజనుల రాజ్యాన్ని సాధిస్తామని పేర్కొనడం జరిగింది

# ప్లేఆఫ్స్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్..
# ఏ జట్టు ఎన్ని గెలవాలంటే..

ప్రతి జట్టు 9 మ్యాచులు ఆడేసింది.

ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు సమయం దగ్గర పడుతోంది. ప్రతి జట్టు 9 మ్యాచులు ఆడేసింది. కొన్ని టీమ్స్ అయితే 10 మ్యాచులు పూర్తి చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్లేఆఫ్స్‌కు చేరాలంటే ఏ టీమ్ ఎన్ని మ్యాచులు నెగ్గాలో ఇప్పుడు చూద్దాం.. వారం వారం ఐపీఎల్ కొత్త సీజన్ మరింత రసవత్తరంగా మారుతోంది. హాఫ్ సీజన్ వరకు వరుస విజయాలతో అదరగొట్టిన టీమ్స్.. ఇప్పుడు అనూహ్య ఓటములను మూటగట్టుకుంటున్నాయి. నిన్నమొన్నటి వరకు పోటీలో లేని టీమ్స్ బ్యాక్ టు బ్యాక్ విక్టరీస్‌తో రేసులోకి దూసుకొస్తున్నాయి. ప్లేఆఫ్స్‌కు కౌంట్‌డౌన్ మొదలైపోయింది. ఇంకొన్ని మ్యాచులతో ప్లేఆఫ్స్ బెర్త్‌లపై కంప్లీట్‌గా క్లారిటీ వచ్చేస్తుంది. ఇప్పటికే అన్ని టీమ్స్ 9 మ్యాచులు ఆడేశాయి. కొన్ని జట్లయితే 10 మ్యాచులు కూడా పూర్తి చేసుకున్నాయి. ఈ




నేపథ్యంలో ఏయే జట్టు ఇంకా ఎన్ని మ్యాచులు నెగ్గితే నెక్స్ట్ స్టేజ్‌కు క్వాలిఫై అవుతుందో ఇప్పుడు చూద్దాం.. పాయింట్స్ టేబుల్‌లో టాప్‌లో ఉన్న ఆర్సీబీ (14 పాయింట్లు)కి ఇంకో 4 మ్యాచులు ఉన్నాయి. ఇందులో కనీసం రెండింట్లో గెలిచినా ప్లేఆఫ్స్ బెర్త్ ఖాయం అవుతుంది. అలాగే టాప్ స్పాట్ కైవసం చేసుకోవచ్చు. నెట్ రన్‌రేట్ సూపర్బ్‌గా ఉంది కాబట్టి ఒక్కదాంట్లో నెగ్గినా ఆ టీమ్ ప్లేఆఫ్స్ బెర్త్ పక్కా అనే చెప్పాలి.

మూడు మస్ట్

తలో 12 పాయింట్లతో ఉన్న ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మరో 3 విజయాలు నమోదు చేయాల్సి ఉంటుంది. నాలుగింట్లో నెగ్గితే ఏకంగా టాప్-2లో నిలిచే చాన్స్ దొరుకుతుంది. 11 పాయింట్లతో ఉన్న పంజాబ్ కింగ్స్ కూడా 3 విక్టరీలు కొడితేనే ప్లేఆఫ్స్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకోగలదు. కనీసం రెండింట్లో గెలిచినా ఆ టీమ్ పోటీలో ఉంటుంది. లక్నో కూడా 3 విజయాలు నమోదు చేస్తేనే రేసులో ఉంటుంది.

మ్యాజిక్ చేస్తారా..

9 పాయింట్లతో 7వ స్థానంలో ఉన్న కేకేఆర్.. నెక్స్ట్ ఆడే నాలుగుకు నాలుగు మ్యాచుల్లోనూ తప్పక నెగ్గాలి. అప్పుడు గానీ ప్లేఆఫ్స్ బెర్త్ కన్ఫర్మ్ అవ్వదు. కనీసం మూడింట్లో గెలిస్తే పోటీలో ఉంటుంది.

దేవుడే కాపాడాలి..

చెరో 6 పాయింట్లతో టేబుల్‌లో దిగువన ఉన్న రాజస్థాన్, సన్‌రైజర్స్ నెక్స్ట్ ఆడే ప్రతి మ్యాచ్‌లోనూ గెలవాలి. రాజస్థాన్ కంటే కూడా ఎస్ఆర్‌హెచ్‌కు ప్లేఆఫ్స్ చాన్సులు కాస్త బెటర్‌గా ఉన్నాయి. ఆ టీమ్ ఐదుకు 5 మ్యాచుల్లో గెలిస్తే 16

# సాధారణ రైతు బిడ్డ స్టార్ క్రికెటర్

**ఐపీఎల్.. ఐపీఎల్.. ఐపీఎల్..**
**ఎక్కడ చూసినా..**
**ఏ ఇంట్లో విన్నా ఇదే ముచ్చట.**
**అంతటి విశిష్టమైన బుడ్డ క్రికెట్‌లో..**
**ఇప్పుడొక బుడ్డోడు సెన్సేషన్ అయ్యాడు.**
**ఎనిమిదో తరగతి ఎక్కాలు చదివే వయసులో..**
**ఏక్‌దమ్ కిరాక్ బ్యాట్స్‌మన్‌గా..**



పురుగా.. పువ్వా.. పురుగే కానీ గులాబీ పువ్వులాగా విచ్చుకుంటుందా.. చూసి తీరాల్సిందే..(వీడియో) చెవ్వల్ చెక్కల్ కొడుతూ హిస్టరీ క్రియేట్ చేశాడు లిటిల్ మాస్టర్ వైభవ్ సూర్యవంశీ..!! వైభవ్ సూర్యవంశీ క్రికెట్‌లో ఒక వెలుగు వెలుగుతున్న చిన్న వయసు క్రికెటర్. చాలా చిన్న వయసులోనే ప్రపంచ దృష్టిని.. క్రికెట్ ప్రపంచాన్ని ఆకర్షించి.. అరుదైన ఘనత సాధించాడు. ఏమో చెప్పలేం.. భవిష్యత్‌లో భారత క్రికెట్ జట్టుకు పెద్ద బలంగా మారే అవకాశమూ ఉండొచ్చు. ఆసక్తికరమైన ఘటన.. తప్పిపోయిన పెంపుడు కుక్క.. 529 రోజుల తర్వాత తిరిగి ఇంటికి! 14 ఏళ్ల వయసు "ఎవ్రురా నువ్వు.. ఇంత టాలెంటెడ్‌గా ఉన్నావు.?" అని మీడియా.. సోషల్ మీడియా ఆశ్చర్యపోయి అబ్బురపడి చూస్తున్న క్రికెటర్ వైభవ్ సూర్య. అతడి వయసు కేవలం 14 సంవత్సరాలు మాత్రమే. మామూలుగా ఈ వయసు పిల్లలు ఏ ఎనిమిదో క్లాసు హోంవర్కో ముంగటేసుకొని " ఏ స్క్వేర్ బీ స్క్వేర్ ఏ ప్లస్ బీ హోల్ స్క్వేర్" అని లెక్కల సూత్రాలు బట్టీ పట్టే పనిలో ఉంటారు. కానీ మనోడు మాత్రం "సిక్స్".. "ఫోర్" అంటూ బంతిని బౌండరీలు దాటించే పనిలో మునిగి స్టార్ క్రికెటర్ రేంజిలో ప్రశంసలు అందుకుంటున్నాడు. బౌలర్లను శతక్కొట్టి సెంచరీలు కొట్టే వయస్సు నాదీ అని రికార్డుల పంట పండిస్తున్నాడు. క్యూట్‌నెస్ ఓవర్‌లోడెడ్.. పొట్టిదాని ఎక్స్‌ప్రెషన్స్ ఎంత ముద్దుగా ఉన్నాయో.. ఇలాంటి వీడియోల కోసం ఇంటర్నెట్ బిల్లు ఎన్ని లక్షలు కట్టినా పర్లేదు..

## అందరూ స్కూల్‌కి వెళ్తే..

వైభవ్‌ది బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లా తజ్‌పూర్ గ్రామం. తండ్రి సంజీవ్ సూర్యవంశీ ఒక సాధారణ రైతు. రెండెకరాల పొలంలో సాంప్రదాయ పంటలు సాగుచేసేవాడు. ఎంతచేసినా ఇంటి అవసరాలకే సరిపోయేది. అయితే వైభవ్‌కేమో చిన్నప్పటి నుంచే క్రికెట్ మీద అమితాసక్తి. అందరూ పలకా బలపం పట్టుకొని స్కూల్‌కి వెళ్లే సమయంలో వైభవ్ సూర్య చెక్క బ్యాట్ తీసుకొని గ్రౌండ్‌కి వెళ్లేవాడు. "ఇదేంట్రా అందరు పిల్లలు స్కూల్‌కి వెళ్తుంటే మావోడేమో క్రికెట్ క్రికెట్ అని అంటాడు" అని చాలాసార్లు అనిపించినా.. ఆఖరికి కొడుకు ఆసక్తిని అర్థం చేసుకొని లక్ష్యం దిశగా అడుగులేయించాడు.

:'జీవితమంటే ఇదే!'.. ఆలోచింపజేస్తున్న 14 ఏళ్ల బాలుడి మాటలు

## భూమిని అమ్మేసి

స్కూల్‌కి వెళ్లాల్సిన పిలగాడు క్రికెట్ గ్రౌండ్‌కి వెళ్తానంటే ఎవరికైనా ఏమనిపిస్తుంది.? "నీ కిర్కెట్ కిన వారెతు.. ఏం పోరడవున్నవ్‌రా.. ఛల్ సప్పుడేక స్కూల్‌కివో" అంటరు ఎవరైనా. కానీ వైభవ్ వాళ్ల నాన్న సంజీవ్ అట్లా ఎప్పుడూ అనుకోలేదు. "పేదోడైతే ఏంది.. నా కొడుకు క్రికెటర్ ఎందుకు కావద్దూ" అని సంకల్పించాడు. ఇంటెనకాల గ్రౌండ్ ఏర్పాటుచేసిచ్చాడు. "ఇలా ఇంటెనకాల ఎన్ని రోజులు ఆడతాడు.. మెరుగైన శిక్షణ ఇప్పించాలి" అని తనకున్న రెండెకరాల పొలాన్ని కొడుకు క్రీడా భవిష్యత్ కోసం అమ్మేసాడు. వైభవ్‌ను తీసుకొని ముంబై పయనమయ్యాడు.

## ఫాస్టెస్ట్ సెంచరీ

ముంబైలో వైభవ్ కోచింగ్‌కి వెళ్లేవాడు. వాళ్ల నాన్ననేమో బాత్రూంలు క్లీన్ చేసే పనికి వెళ్లేవాడు. కొంతకాలం తర్వాత ఆ పని వదిలేసి బౌన్సర్‌గా మారాడు సంజీవ్. 9 ఏళ్ల వయసులో స్థానిక మ్యాచ్‌లో తన సత్తా ఏంటో చూపెట్టాడు. 12 ఏళ్ల నాటికి సమస్తిపూర్ క్రికెట్ అకాడమీలో టాలెంట్ నిరూపించుకున్నాడు. అప్పుడే బీహార్ తరపున రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేశాడు. రంజీలో అత్యధిక స్కోర్ 41 మాత్రమే. కానీ ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన అండర్- 19 అనధికార టెస్ట్ మ్యాచ్‌లో 58 బంతుల్లో సెంచరీ కొట్టేశాడు. ఆ టోర్నీలో మొత్తం 322 పరుగులు చేశాడు.

## సానబెట్టిన ద్రవిడ్

ఆస్ట్రేలియాతో జరిగిన ట్రోఫీలో వైభవ్ రాహుల్ ద్రావిడ్ దృష్టిలో పడ్డాడు. "చూస్తే చిన్నపిల్లోడే కానీ సాన పెడితే గొప్ప ఆటగాడు అవుతాడు" అని ఎంకరేజ్ చేశాడు. వయసు చిన్నదే అయినా ట్రాక్ రికార్డు పెద్దగా ఉండటంతో ఐపీఎల్ వేలంలో హాట్ ప్లేయర్‌గా నిలిచాడు. హేమాహేమీ క్రికెటర్లను సైతం వేలంలో కొనుక్కోని జట్లు వైభవ్ సూర్య కోసం పోటీ పడ్డాయి. అలా ఢిల్లీ కాపిటల్స్.. రాజస్థాన్ రాయల్స్ పోటీ పడ్డాయి. మాగ్గావాలె అంటే మాగ్గావాలె అని పోటీ పడి మరీ రేటును పెంచుకుంటూ వెళ్తే అందరూ ఆశ్చర్యపోయారు. అలా మొత్తానికి ?1.10 కోట్లకు రాజస్థాన్ రాయల్స్ వైభవ్‌ను కొనేసింది.

## మగాడ్రా బుజ్జీ..

టీమ్‌కైతే సెలక్ట్ అయ్యాడు కానీ.. ఆడే ఛాన్స్ వస్తుందా రాదా అని అనుకున్నారు. కానీ అదృష్టం తన్నుకుంటూ వచ్చి ఈ బుడ్డోడిని బూరెల బుట్టలో పడేసింది. వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని వైభవ్ తెలివిగా ఫస్ట్ మ్యాచ్.. ఫస్ట్ బాల్‌కే సిక్సర్ కొట్టి శభాష్ అనిపించుకున్నాడు. తాజాగా గుజరాత్ టైటాన్స్ మీద విరుచుకుపడి 36 బంతుల్లో 11 సిక్సులు.. 7 ఫోర్స్‌తో 101 పరుగులు చేసి హిస్టరీ క్రియేట్ చేశాడు. వీడు మగాడ్రా బుజ్జీ అని ప్రశంసలు పొందుతున్నాడు.

# క్రికెట్ నీకు రెండో ఛాన్స్ ఇచ్చింది..

ఢిల్లీ

బ,ా ర త్

మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా విమర్శించాడు. ఐపీఎల్-2025 2025) రూపంలో తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో కరుణ్ విఫలమవుతున్నాడని పేర్కొన్నాడు. ఇలాగే కొనసాగితే వచ్చే సీజన్‌లో ఆడటం కష్టమేనని అభిప్రాయపడ్డాడు. కాగా 2013 నుంచి ఐపీఎల్‌లో ఆడుతున్న కరుణ్ నాయర్ (%ఖుతీబఅ ఞఱఅతీ%).. ఇటీవలి కాలంలో దేశవాళీ క్రికెట్‌లో దుమ్ములేపాడు. విదర్భ తరఫున రంజీల్లో, వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో వరుస శతకాలతో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలో కరుణ్‌కు మళ్లీ జాతీయ జట్టులో చోటు ఇవ్వాలనే డిమాండ్లు పెరిగాయి.

## రూ. 30 లక్షల కనీస ధరతో

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 లోనూ ఆడించాలని హర్భజన్ సింగ్ వంటి మాజీ క్రికెటర్లు కరుణ్‌కు మద్దతు పలికారు. కానీ సెలక్టర్లు మాత్రం అతడిని పట్టించుకోలేదు. ఇదిలా ఉంటే.. రూ. 30 లక్షల కనీస ధరతో కరుణ్ నాయర్ ఐపీఎల్-2025 మెగా వేలంలో తన పేరును రిజిస్టర్ చేసుకున్నాడు. ఈ క్రమంలో రూ. 50 లక్షలకు ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని కొనుగోలు చేసింది. అయితే, ఇప్పటి వరకు ఈ సీజన్‌లో ఆడిన ఆరు మ్యాచ్‌లలో కలిపి కరుణ్ నాయర్ కేవలం 154 పరుగులే చేశాడు. అత్యధిక స్కోరు 87. ఇక తాజాగా మంగళవారం నాటి మ్యాచ్‌లోనూ కరుణ్ విఫలమయ్యాడు.

## వన్‌డౌన్‌లో

అరుణ్ జైట్లీ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో.. లక్ష్య ఛేదనలో భాగంగా కరుణ్ వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చాడు. మొత్తంగా పదమూడు బంతులు ఎదుర్కొని 15 పరుగులు చేసిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. వైభవ్ అరోరా బౌలింగ్‌లో లెగ్ బిఫోర్ వికెట్ (%వాదీఔ%)గా వెనుదిరిగాడు. ఇక ఈ మ్యాచ్‌లో కేకేఆర్



విధించిన 205 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించలేక ఢిల్లీ ఓటమిపాలైంది. ఆఖరి వరకు పోరాడినా పద్నాలుగు పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ నేపథ్యంలో కేకేఆర్ చేతిలో ఢిల్లీ ఓటమి అనంతరం కామెంటేటర్ ఆకాశ్ చోప్రా కరుణ్ నాయర్‌ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. క్రికెట్ నీకు రెండో అవకాశం ఇచ్చింది.. కానీ "క్రికెట్ నీకు రెండో అవకాశం ఇచ్చింది. కానీ దానిని నువ్వు సద్వినియోగం చేసుకోవడం లేదు. ఇప్పటి వరకు కేవలం ఒక్కే మంచి ఇన్నింగ్స్ ఆడావు. రెండు, మూడు రనౌట్లలో భాగమయ్యావు. కానీ నీ స్థాయికి తగ్గట్లుగా ఆడలేకపోతున్నావు. నీ నుంచి భారీ ఇన్నింగ్స్ రావడం లేదు. ముఖ్యంగా టాపార్డర్‌లో అదీ వన్‌డౌన్‌లో ఆడుతున్నా బ్యాట్ ఝులిపించలేకపోతున్నావు. ఇలా అయితే కష్టమే" అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. కాగా కరుణ్ నాయర్ ఐపీఎల్‌లో ఇప్పటి వరకు మొత్తంగా 82 మ్యాచ్‌లు ఆడి 1650 పరుగులు చేశాడు. ఇందులో 11 అర్ధ శతకాలు ఉన్నాయి. గతంలో అతడు పంజాబ్ కింగ్స్ (రూ. 5.6 కోట్లు), రాజస్తాన్ రాయల్స్, కోల్‌కతా, లక్నో సూపర్ జెయింట్స్ తదితర ఫ్రాంఛైజీలకు ఆడాడు. ఐపీఎల్-2025: ఢిల్లీ వర్సెస్ కోల్‌కతా టాస్: ఢిల్లీ.. తొలుత బౌలింగ్ ోల్‌కతా స్కోరు: 204/9 (20)ి ల్లీ స్కోరు: 190/9 (20) ఫలితం: పద్నాలుగు పరుగుల తేడాతో ఢిల్లీపై కోల్‌కతా విజయం ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్: సునిల్ నరైన్ (3/29).

# అతడు వచ్చే ఏడాది ఆడకూడదు..
# ఇప్పటికైనా చెన్నైని వదిలేయాలి



ఐపీఎల్-2025 లో చెన్నై సూపర్ కింగ్స్ దారుణ ఆట తీరుతో విమర్శలు మూటగట్టుకుంటోంది. గతంలో ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన సీఎస్‌కే ఈసారి పాయింట్ల పట్టికలో ఆఖరి స్థానాన్ని పటిష్టం చేసుకునే దిశగా పయనిస్తోంది. ఇప్పటికి ఆడిన తొమ్మిది మ్యాచ్‌లలో ఏకంగా ఏడు ఓడిపోయి అట్టడుగున పదో స్థానంలో కొనసాగుతోంది. ఐదుసార్లు ట్రోఫీ గెలవడంతో పాటు.. అనేకసార్లు ఫైనల్ చేరిన జట్టుగా ఘనత ఉన్న సీఎస్‌కేకు ఇలాంటి దుస్థితి ఇదే తొలిసారి. ఇక ఈ సీజన్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడిన తర్వాత చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ గాయం వల్ల మిగతా మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అతడి స్థానంలో దిగ్గజ సారథి మహేంద్ర సింగ్ ధోని మరోసారి సీఎస్‌కే సారథ్య బాధ్యతలు చేపట్టాడు. కాగా వికెట్ కీపర్‌గా ఇప్పటికీ మెరుపు వేగంతో పాదరసంలా కదిలి స్టంపింగ్‌లు చేస్తున్న ధోని.. బ్యాటర్‌గా మాత్రం పెద్దగా ఆకట్టుకోలేకపోతున్నాడు. 43 ఏళ్ల ఈ వెటరన్ క్రికెటర్ ఐపీఎల్-2025లో తొమ్మిది మ్యాచ్‌లు పూర్తి చేసుకుని కేవలం 140 పరుగులే చేశాడు.

## సీఎస్‌కే భవిష్యత్తు బాగుండాలంటే

ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా దిగ్గజ వికెట్ కీపర్, ఐపీఎల్ విన్నింగ్ కెప్టెన్ అయిన ఆడం గిల్‌క్రిస్ట్ ధోనిని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. సీఎస్‌కే భవిష్యత్తు బాగుండాలంటే ధోని ఆ జట్టుతో తెగదెంపులు చేసుకోవాలని సూచించాడు. ఈ మేరకు క్రిక్‌బజ్ షోలో మాట్లాడుతూ.. "ధోని ఇప్పటికే తాను సాధించాల్సిందంతా సాధించేశాడు. ఆటలో తను ఇంకా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు. అయితే, ఏం చేయాలన్నది మాత్రం అతడి ఇష్టమే. కానీ నా అభిప్రాయం ప్రకారం.. జట్టు భవిష్యత్ దృష్ట్యా అతడు వచ్చే ఏడాది ఆడాల్సిన అవసరం లేదు. ఎంఎస్ ఐ లవ్ యూ. నువ్వొక చాంపియన్‌వి. ఐకాన్‌వి. నువ్వు ఇప్పటికే అన్నీ సాధించేశావు" అని ఆడం గిల్‌క్రిస్ట్ పేర్కొన్నాడు.

## ఆ నలుగురిని వదిలించుకోవాలి



అదే విధంగా.. సీఎస్‌కే వచ్చే ఏడాది ధోనితో పాటు షేక్ రషీద్, డెవాన్ కాన్వే, దీపక్ హుడాలను వదిలించుకోవాలని గిల్‌క్రిస్ట్ సలహా ఇచ్చాడు. కాగా ఆడం గిల్‌క్రిస్ట్ 2009లో దక్కన్ చార్జర్స్ (హైదరాబాద్ ఫ్రాంఛైజీ- ఇప్పుడు మనుగడలో లేదు) కెప్టెన్‌గా వ్యవహరించి.. జట్టుకు ట్రోఫీ అందించాడు. మొత్తంగా ఐపీఎల్‌లో 80 మ్యాచ్‌లు ఆడి 2069 పరుగులు చేశాడు. ఇందులో రెండు శతకాలు కూడా ఉండటం విశేషం. ఇక అంతర్జాతీయ స్థాయిలో ఆస్ట్రేలియా తరఫున గిల్‌క్రిస్ట్.. 96 టెస్టులు, 287 వన్డేలు, 13 టీ20 మ్యాచ్‌లు ఆడి.. ఆయా ఫార్మాట్లలో 5570, 9619, 272 పరుగులు చేశాడు. మరోవైపు ధోని టీమిండియాకు మూడు ఐసీసీ ట్రోఫీలు అందించాడు. టీ20 ప్రపంచకప్-2007, వన్డే వరల్డ్‌కప్-2011, చాంపియన్స్ ట్రోఫీ-2013 గెలిచిన దిగ్గజ కెప్టెన్‌గా తన పేరును చరిత్ర పుటల్లో లిఖించుకున్నాడు. భారత్ తరఫున మొత్తంగా 90 టెస్టులు, 350 వన్డేలు, 98 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 4876, వన్డేల్లో 10773, టీ20లలో 1617 పరుగులు సాధించాడు. ఇక ఐపీఎల్‌లో అత్యధికంగా ఇప్పటికి 273 మ్యాచ్‌లు ఆడిన ధోని 5383 పరుగులతో సీఎస్‌కే టాప్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. అదే విధంగా కెప్టెన్‌గా సీఎస్‌కేకు టైటిల్ అందించిన ఘనత ధోని సొంతం.

# క్రికెట్ నీకు రెండో ఛాన్స్ ఇచ్చింది..

ఢిల్లీ ఆ 'మూడు రికార్డులు' ఎవ్వరూ బద్దలు కొట్టలేరు..!

టీమిండియా కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ ఆటగాడు రోహిత్ శర్మ ఇవాళ (ఏప్రిల్ 30) 38వ పడిలోకి అడుగుపెట్టాడు. ఈ సందర్భంగా హిట్‌మ్యాన్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సహచర క్రికెటర్లతో పాటు అభిమానులు సోషల్‌మీడియా వేదికగా రోహిత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రస్తుతం ఐపీఎల్ 2025 ఆడుతున్న రోహిత్.. తన జట్టు సభ్యులు మరియు భార్య రితక సజ్దేతో కలిసి కేక్ కట్ చేశాడు. హిట్‌మ్యాన్ పుట్టిన రోజు సందర్భంగా అతను సాధించిన రికార్డులపై ఓ లుక్కేద్దాం. 2007లో టీమిండియా తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రోహిత్ శర్మ తన కెరీర్‌లో ఎన్నో అద్భుతాలు చేశాడు. ఆటగాడిగా, కెప్టెన్‌గా తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నాడు. టీమిండియా తరఫున 67 టెస్టులు, 273 వన్డేలు, 159 టీ20లు ఆడిన హిట్‌మ్యాన్ మూడు ఫార్మాట్లలో కలిపి 19700 పరుగులు చేశాడు. ఇందులో 49 సెంచరీలు, 108 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్‌లో డెక్కన్ చార్జర్స్, ముంబై ఇండియన్స్ తరఫున ఆడిన రోహిత్ మొత్తం 266 మ్యాచ్‌లు ఆడి 2 సెంచరీలు, 45 హాఫ్ సెంచరీల సాయంతో 6868 పరుగులు చేశాడు. రోహిత్ తన సుదీర్ఘ కెరీర్‌లో భారత జట్టు, తన ఐపీఎల్ జట్లైన డెక్కన్ చార్జర్స్, ముంబై ఇండియన్స్ తరఫున ఎన్నో రికార్డులు సాధించాడు. వీటిలో మూడు రికార్డులు మాత్రం ఎప్పటికీ పదిలంగా ఉంటాయి. అవేంటంటే.. వన్డేల్లో అత్యధిక స్కోర్ (264) 2014, నవంబర్ 13న రోహిత్ శర్మ శ్రీలంకపై 264 పరుగులు (173 బంతుల్లో 33 ఫోర్లు, 9 సిక్సర్లు) చేశాడు. వన్డే క్రికెట్ చరిత్రలో ఇప్పటికీ ఇదే అత్యుత్తమ స్కోర్‌గా చలామణి అవుతుంది. బహుశా మున్ముందు కూడా ఈ రికార్డు పదిలంగానే ఉండే అవకాశం ఉంది. వన్డేల్లో ఇంత భారీ ఇన్నింగ్స్‌లు ఆడాలంటే చాలా సహనం కావాలి. నేటి తరం? క్రికెటర్లలో ఇది కొరవడింది. కాబట్టి ఈ రికార్డు వన్డే క్రికెట్ చరిత్రలో చిరకాలం పదిలంగా ఉండే అవకాశం ఉంది.

## సింగిల్ వరల్డ్‌కప్‌లో అత్యధిక సెంచరీలు (5)

2019 వన్డే వరల్డ్‌కప్‌లో రోహిత్ సెంచరీల సునామీ సృష్టించాడు. ఆ టోర్నీలో ఏకంగా ఐదు సెంచరీలు (సౌతాఫ్రికా, పాకిస్తాన్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్, శ్రీలంక?) సాధించి చరిత్ర సృష్టించాడు. ఓ వరల్డ్‌కప్ ఎడిషన్‌లో ఓ ఆటగాడు చేసిన అత్యధిక సెంచరీలు ఇవే. ఈ టోర్నీలో హిట్‌మ్యాన్ ఉగ్రరూపం దాల్చి 9 మ్యాచ్‌ల్లో 648 పరుగులు చేశాడు. వన్డే క్రికెట్ చరిత్రలో ఈ రికార్డు బద్దలు కొట్టడం కూడా దాదాపుగా అసాధ్యమే.

## వన్డేల్లో అత్యధిక డబుల్ సెంచరీలు (3)

వన్డేల్లో ఒక్క డబుల్ సెంచరీ చేస్తేనే అత్యద్భుతం అనుకునే రోజుల్లో హిట్‌మ్యాన్ ఏకంగా మూడు డబుల్ సెంచరీలు బాది చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో ఇప్పటివరకు 10 డబుల్ సెంచరీలు నమోదు కాగా.. అందులో రోహిత్ ఒక్కడే మూడు సాధించడమంటే మామూలు విషయం కాదు. 2013లో ఆస్ట్రేలియాపై తన తొలి డబుల్ సెంచరీ (208 నాటౌట్) సాధించిన హిట్‌మ్యాన్ ఆతర్వాతి ఏడాదే (2014) శ్రీలంకపై వరల్డ్ రికార్డు డబుల్ సెంచరీ (264) సాధించాడు. 2017లో రోహిత్ మరోసారి శ్రీలంకపై డబుల్ సెంచరీ (208 నాటౌట్) చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో రోహిత్ చాలా రికార్డులు నమోదు చేసినప్పటికీ ఈ రికార్డులను మాత్రం ఎవరూ బద్దలు కొట్టలేదు. ప్లేయర్‌గా, కెప్టెన్‌గా రోహిత్ సాధించిన పలు ఘనతలు/రికార్డులు.. వరల్డ్‌కప్ సెంచరీలు- 7 కెప్టెన్‌గా 2 ఐసీసీ టైటిళ్లు (2024 టీ20 వరల్డ్‌కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ) ఆటగాడిగా 4 ఐసీసీ టైటిళ్లు వన్డేల్లో మూడు డబుల్ సెంచరీలు సింగిల్ వరల్డ్‌కప్‌లో అత్యధిక సెంచరీలు వన్డేల్లో అత్యధిక స్కోర్ కెప్టెన్‌గా అత్యధిక విన్నింగ్ పర్సంటేజీ (కనీసం? 100 అంతర్జాతీయ మ్యాచ్‌లు) కెప్టెన్‌గా 5 ఐపీఎల్ టైటిళ్లు ఆటగాడిగా 6 ఐపీఎల్ టైటిళ్లుభారత



మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా విమర్శించాడు. ఐపీఎల్-2025 2025) రూపంలో తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో కరుణ్ విఫలమవుతున్నాడని పేర్కొన్నాడు. ఇలాగే కొనసాగితే వచ్చే సీజన్‌లో ఆడటం కష్టమేనని అభిప్రాయపడ్డాడు. కాగా 2013 నుంచి ఐపీఎల్‌లో ఆడుతున్న కరుణ్ నాయర్ . ఇటీవలి కాలంలో దేశవాళీ క్రికెట్‌లో దుమ్ములేపాడు. విదర్భ తరఫున రంజీల్లో, వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో వరుస శతకాలతో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలో కరుణ్‌కు మళ్లీ జాతీయ జట్టులో చోటు ఇవ్వాలనే డిమాండ్లు పెరిగాయి. రూ. 30 లక్షల కనీస ధరతో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 లోనూ ఆడించాలని హర్భజన్ సింగ్ వంటి మాజీ క్రికెటర్లు కరుణ్‌కు మద్దతు పలికారు. కానీ సెలక్టర్లు మాత్రం అతడిని పట్టించుకోలేదు. ఇదిలా ఉంటే.. రూ. 30 లక్షల కనీస ధరతో కరుణ్ నాయర్ ఐపీఎల్-2025 మెగా వేలంలో తన పేరును రిజిస్టర్ చేసుకున్నాడు. ఈ క్రమంలో రూ. 50 లక్షలకు ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని కొనుగోలు చేసింది. అయితే, ఇప్పటి వరకు ఈ సీజన్‌లో ఆడిన ఆరు మ్యాచ్‌లలో కలిపి కరుణ్ నాయర్ కేవలం 154 పరుగులే చేశాడు. అత్యధిక స్కోరు 87. ఇక తాజాగా మంగళవారం నాటి మ్యాచ్‌లోనూ కరుణ్ విఫలమయ్యాడు. వన్‌డౌన్‌లో అరుణ్ జైట్లీ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో.. లక్ష్య ఛేదనలో భాగంగా కరుణ్ వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చాడు. మొత్తంగా పదమూడు బంతులు ఎదుర్కొని 15 పరుగులు చేసిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. వైభవ్ అరోరా బౌలింగ్‌లో లెగ్ బిఫోర్ వికెట్ )గా వెనుదిరిగాడు. ఇక ఈ మ్యాచ్‌లో కేకేఆర్ విధించిన 205 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించలేక ఢిల్లీ ఓటమిపాలైంది. ఆఖరి వరకు పోరాడినా పద్నాలుగు పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ నేపథ్యంలో కేకేఆర్ చేతిలో ఢిల్లీ ఓటమి అనంతరం కామెంటేటర్ ఆకాశ్ చోప్రా కరుణ్ నాయర్‌ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. క్రికెట్ నీకు రెండో అవకాశం ఇచ్చింది.. కానీ "క్రికెట్ నీకు రెండో అవకాశం ఇచ్చింది. కానీ దానిని నువ్వు సద్వినియోగం చేసుకోవడం లేదు. ఇప్పటి వరకు కేవలం ఒక్కే మంచి ఇన్నింగ్స్ ఆడావు. రెండు, మూడు రనౌట్లలో భాగమయ్యావు. కానీ నీ స్థాయికి తగ్గట్లుగా ఆడలేకపోతున్నావు. నీ నుంచి భారీ ఇన్నింగ్స్ రావడం లేదు. ముఖ్యంగా టాపార్డర్‌లో అదీ వన్‌డౌన్‌లో ఆడుతున్నా బ్యాట్ ఝులిపించలేకపోతున్నావు. ఇలా అయితే కష్టమే" అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. కాగా కరుణ్ నాయర్ ఐపీఎల్‌లో ఇప్పటి వరకు మొత్తంగా 82 మ్యాచ్‌లు ఆడి 1650 పరుగులు చేశాడు. ఇందులో 11 అర్ధ శతకాలు ఉన్నాయి. గతంలో అతడు పంజాబ్ కింగ్స్ (రూ. 5.6 కోట్లు), రాజస్తాన్ రాయల్స్, కోల్‌కతా, లక్నో సూపర్ జెయింట్స్ తదితర ఫ్రాంఛైజీలకు ఆడాడు. ఐపీఎల్-2025: ఢిల్లీ వర్సెస్ కోల్‌కతా టాస్: ఢిల్లీ.. తొలుత బౌలింగ్ ోల్‌కతా స్కోరు: 204/9 (20)ి ల్లీ స్కోరు: 190/9 (20) ఫలితం: పద్నాలుగు పరుగుల తేడాతో ఢిల్లీపై కోల్‌కతా విజయం ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్: సునిల్ నరైన్ (3/29).

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com